
# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -01 కృష్ణా/విజయవాడ జనవరి - 2024 పేజీలు - 36 రూ.20.00





## నేలకొరిగిన ఉద్యమ శిఖరం

## కా॥ షేక్ సాబ్జీ

# ఆర్థిక సమస్యల సాధనకై మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు



శ్రీకాకుళం




అనకాపల్లి



అల్లూరి సీతారామరాజు



ఏలూరు



ఎన్.టి.ఆర్.



బాపట్ల




చిత్తూరు



నెల్లూరు



కర్నూలు



అనంతపురం



శ్రీసత్యసాయి



కోనసీమ







సీనియర్ నాయకులు కర్నూలు జిల్లా కా॥ చెన్నకేశవ రెడ్డి మృతి యుటియఫ్‌కి తీరని లోటు

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**సంపాదక వర్గం**

**ఎన్.కుమార్ రాజా**
ప్రధాన సంపాదకులు

**సంపాదకవర్గ సభ్యులు**

కె.ఎస్.ఎస్.ప్రసాద్

నక్కా వెంకటేశ్వర్లు

ఐ.ప్రసాదరావు

ఎం.జోగిరాజు

ఎం.లలితశ్రీ


## ఈ సంచికలో...


| | |
|---|---|
| మైనేనికి ఘన నివాళి | - 04 |
| అమ్మో! ఫస్ట్ తారీఖు (చిన్న కథ) | - 04 |
| నెలకొరిగిన ఉద్యమ శిఖరం | - 05 |
| సాల్జీ ఉద్యమ పయనం | - 06 |
| చివరిదాకా ఉద్యమాల్లోనే | - 07 |
| ఉద్యమ సూర్యుడా నీకు మరణం లేదు | - 08 |
| జమ్మూ కాశ్మీర్ విలీనం మరియు విచ్ఛిన్నం | - 09 |
| పోరుబాటకు సిద్ధం.. | - 11 |
| రాష్ట్రంలో సమ్మె సైరన్ | - 13 |
| సమయం ఏదైనా... పోరాటమే మార్గం | - 15 |
| సామాజిక వైతాళికురాలు పూలే | - 18 |
| మహిళా అభివృద్ధి ఎండమావేనా | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ఉద్యమ వార్తలు | - 20 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 32 |



| | | |
|---|---|---|
| 5 సం॥ చందా : | ₹ | 850-00 |
| 2 సం॥ చందా : | ₹ | 375-00 |
| సం॥ చందా : | ₹ | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# ఉద్యోగులూ ప్రజలలో భాగమే...

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ రాష్ట్రంలో సమ్మెల సైరన్ మ్రోగుతోంది. మొదట అంగన్‌వాడీలు, తర్వాత సమగ్రశిక్ష ఉద్యోగులు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, కెజిబివి టీచర్లు, మున్సిపల్ కార్మికులు ఇలా ఒక్కొక్కరుగా సమ్మెబాట పట్టారు. తాజాగా ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధి కార్మికులు, ఆర్‌టిసి ఉద్యోగులు కూడా ఆందోళనబాట పడుతున్నారు. ఎవరు సమ్మెచేసినా లేక ఆందోళన చేపట్టినా ఒక్కటే డిమాండ్ ఇచ్చిన "హామీలు నెరవేర్చమని, సమాన పని సమాన వేతనం ఇవ్వమని". అంతేతప్ప వేరే గొంతెమ్మ కోరికలు ఏవీకావు. ఆందోళనబాట పట్టిన వారితో ఆ,యా శాఖల అధికారులు, మంత్రివర్గ ఉపసంఘం 1,2 దఫాలు చర్చలు జరిపినా వారికి ఉపశమనం కలిగించే నిర్ణయాలు ఏవీలేకపోవడంతో సమ్మెలు కొనసాగుతున్నాయి.

గత పిఆర్‌సి చర్చల సందర్భంగా రెగ్యులర్ ఉద్యోగులతోబాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల వేతనాల పెంపు, సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలన్నప్పుడు సరైన సమయంలో వారి వేతనాలు పెంచుతామని, వారికిచ్చిన హామీలు నెరవేరుస్తామని, ఆక్రెడిట్ మొత్తం తమకే దక్కాలని చెప్పిన మంత్రివర్గ ఉపసంఘం ఇప్పుడు వేతనాల పెంపుకు ససేమిరా అంటున్నది. అంతేగాదు, గత ప్రభుత్వ హయాంలో పెంచిన వేతనాలను కూడా తమ ఖాతాలో వేసేసుకుని, ఆ ఉద్యోగులకు తమ ప్రభుత్వమే పెద్ద ఎత్తున వేతనాలు పెంచినట్లు, వారికి తమ ప్రభుత్వమే సకల సదుపాయాలు కలిగించినట్లు వారి వాణిజ్య పత్రికలో ప్రచారం చేసుకోవడం మరింత విడ్డూరం.

సమ్మెబాట పట్టిన వారిని ఉద్యోగాలనుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారు. గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగులతో అంగన్‌వాడీ కార్యాలయాల తలుపులు బద్దలు కొట్టించడం, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేయాల్సిన పనులు కూడా వారిచేతనే చేయించడం ప్రభుత్వ తెంపరితనానికి నిదర్శనం.

11వ పిఆర్‌సి సందర్భంగా పెరిగిన వేతనాల బకాయిలు ఒక్క రూపాయికూడా చెల్లించకపోగా పిఎఫ్, ఏపిజిఎల్ఐ, డిఏలు, సరండర్ లీవులు వేలకోట్ల రూపాయలు ఉద్యోగులకు బకాయి పెట్టారు. బకాయిలు చెల్లించమంటే రేపు, మాపు అంటూ వాయిదాలు వేస్తున్నారు గనుకనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా బకాయిల కోసం ఆందోళనబాట పట్టాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది.

తమ ప్రభుత్వం ఉద్యోగుల పాలిట ఫ్రెండ్లీ ప్రభుత్వం అని పదే పదే చెప్పుకుంటున్న వారు ఉద్యోగులపట్ల ఇంత నిర్దయగా ఎలా వ్యవహరిస్తున్నారనే ఆశ్చర్యం కలుగక మానదు. ఉద్యోగుల పట్ల కర్కశంగా వ్యవహరించిన రాష్ట్రాలు, ప్రభుత్వాలు వారి వల్లనే కూలిపోవడం చూసాం. మన పొరుగు రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల పరిణామాలు కూడా దీనినే ఋజువు చేస్తున్నాయి. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు మేలుకోవాలి. ఉద్యోగులు కూడా ప్రజలలో ఒక భాగమని గుర్తించాలి. వారికిచ్చిన హామీలు నెరవేర్చాలి. ఉద్యోగ భద్రత కల్పించడంతోబాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. లేకుంటే ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడక తప్పదు. ◉

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**

జనవరి 12 మైనేని వర్ధంతి సందర్భంగా

# మైనేనికి ఘన నివాళి



చారిత్రాత్మక అవసరంగా 1974 లో ఏర్పడిన ఆం.ప్ర.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక ఐక్యఉపాధ్యాయకు వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు మైనేని వెంకట రత్నం. 1975 జనవరిలో మైనేని సంపాదకత్వంలో ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రారంభించబడింది. పత్రిక ప్రారంభించిన నాటి నుండి 1990 వరకు 15 సం॥లు నిర్విరామంగా ఐక్యఉపాధ్యాయను సమర్ధవంతంగా నడిపించారు. పోరాటాలకు పదును పెట్టేలా, సమస్యలకు అద్దం పట్టేలా, విద్యారంగంలో వస్తున్న మార్పులను ప్రత్యామ్నాయ విధానాలు చూపుతూ విద్యా విషయక మాసపత్రికల్లో పాటిలేని మేటి పత్రికగా ఐక్యఉపాధ్యాయను తీర్చిదిద్దారు.

మైనేని అభ్యుదయ సాహితివేత్త, కలం యోధుడు. సమకాలీన విద్యారంగ విషయాలపై, సాహిత్య విషయాలపై ఆయన వ్యాసాలు ఉపాధ్యాయుల్లో ఉద్యమ చైతన్య, సామాజిక చైతన్యం పెంపొందించ చిదిగా ఉండేవి.

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అమృతలూరులో 1925 అక్టోబరు 29న జన్మించిన మైనేని భాషా ప్రవీణ చదివి భాషోపా ధ్యాయలో ఉపాధ్యాయ వృత్తి ప్రారంభించారు. చెరగని చిరునవ్వు, ఆప్యాయతతో కూడిన పలకరింపు, మాటల్లో ఖచ్చితత్వం ఆయన స్వంతం. అవకాశవాదుల అంటనే మండిపడేవారు. విలువల కొరకు జీవించాలే తప్ప, గెలుపు ఓటములు ప్రధానం కాదని కార్యకర్తలకు ఉద్బోదించేవారు.

మైనేని మంచి కళాకారుడు. సంఘ విద్యా వైజ్ఞానిక మహాసభల గీతాలు వ్రాయించడం, వాటికి బాణీలు కట్టించి పాడించేవారు. సాంస్కృతిక సాహిత్య కళారూపాలు ప్రదర్శించండంలోను మైనేని మార్గదర్శకత్వం మరుపురానిది.

ఉపాధ్యాయ ఉద్యమ నేతగానే కాకుండా సామాజిక కార్యక్రమా లలోను పాల్గొనేవారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీలో బాధ్యులుగా కూడా పనిచేసారు.

మైనేని సారధ్యంలో 1975 జనవరిలో ప్రారంభించిన మన పత్రిక ఐక్యఉపాధ్యాయ 2024 జనవరికి 49 సం॥లు పూర్తి చేసుకుని 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. మారుతున్న విద్యారంగ పరిస్థితుల్లో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను, సంఘ పోరాటాలను పాఠకులకు అందించాల్సి ఉంది. ప్రతి పాఠశాలకు ప్రతి సభ్యునికి పత్రిక అందేలా కర్తవ్యంగా తీసుకోవాలి. అదే మనం మైనేనికి ఇచ్చే ఘన నివాళి. •

**చిన్న కథ**

## అమ్మో! ఫస్ట్ తారీఖు



అమ్మగారూ, అమ్మగారూ అంటూ గట్టిగా తలుపు కొట్టింది రంగి పొద్దున్నే. అమ్మగారూ ఇయాల బడికి సెలవే కదాని పొద్దెక్కాక లెగుస్తారని తెల్ల మేడలో పని సూసుకుని వచ్చానమ్మ, అంటూ వూర్లో కబుర్లు చెప్తూ వచ్చినపని కానిచ్చింది. "పనైపోయింది అమ్మా జీతం డబ్బులు కాస్త ఇస్తే... సీటీ కట్టుకుందామని.." సణిగింది రంగి.

"అయ్యగారికి ఇంకా జీతం రాలేదే రంగి, రాగానే నీకే ఇస్తాం ముందు.."అంది రాణెమ్మ. "అయ్యో! అదేటమ్మగోరూ ఇద్దారం కాపోతేనూ.. ఒకటో తారీకునే వత్తాయంటగా జీతాలు.. ఆనిక్క వస్తామ్మ.. డబ్బులు అవసరం.." అంటూ వెళ్లింది రంగి. లోపలికి వెళ్ళేలోపే కాలింగ్ బెల్ మోగింది, ఎవరూ అంటూ తలుపు తీసేసరికి "అమ్మగారూ! మెయింటెనెన్స్" అంటూ వాచ్‌మెన్ పుస్తకం పట్టుకొచ్చాడు. "జీతాలు ఇంకా రాలేదు గోపాలం" అనగానే "అయ్యో! అదేంటమ్మా నా జీతం డబ్బులు ముందుగా మీ ఫ్లోర్ వల్లే వస్తాయి.." అనుకుంటూ నిరాశగా వెళ్ళాడు.

"ఏవండీ! ఏంటి మీ జీతాలు ఎందుకిలా లేట్ అవుతున్నాయి. ఎప్పుడూ ఫస్ట్ తారీఖే వచ్చేవిగా" అని అడిగింధి భర్తని. "ఏం చేస్తాం అంతా మన ఖర్మ.. రెండు నెలల క్రితం బ్యాంక్‌కెళ్ళి చెక్ బౌన్స్‌లు అవకుండా లోన్లు ఐదో తేదీకి మార్చుకున్నాం అందరం. క్రితం నెల పదో తేదీన పడ్డాయి జీతాలు. మళ్ళీ చెక్ బౌన్స్. మళ్ళీ బ్యాంక్ కెళ్ళి పదో తేదీకి మార్చుకుందాం అంటే అప్పటికైనా వస్తాయా అని మళ్ళీ డౌటు.."అన్నాడు భర్త. ఇంతలో "కాలేజ్ ఫీజు తొమ్మిదో తారీఖులోగా కట్టాలంట నాన్నా.. అంటూ వచ్చాడు పెద్ద కొడుకు హరి.

కాఫీ తాగుతుండగానే చీటీల సాంబశివ వచ్చాడు. "మాస్టారూ! ఈ నెల చీటి డబ్బులు.." అనుకుంటూ. "ఇంకా జీతాలు రాలేదు" అని మరోసారి చెప్పాలం టేనే ఏదో చిరాకుగా అనిపించింది. "అదేంటి మీ టీచర్లు జాగ్రత్తగా ఉంటారు కదా!.. ఆ మాత్రం పొదుపు చేసుకోవద్దూ.." అంటూ లేచి వెళ్లిపోయాడు. ఎవరినైనా చేబదులు అడుగుదాం అంటే అందరి పరిస్తితి అలానే ఉంది గా ఇలా ఎన్ని రోజులు అనుకుంటూ స్నానానికి వెళ్ళాడు సత్యం మాస్టారు.

బయటకి రాగానే తాతయ్య నుండి ఫోన్ నాన్నా అంటూ ఫోన్ చేతికిచ్చింది కూతురు. "ఈ నెల పెన్షన్ డబ్బులు ఇంకా పడలేదు. నాకు, మీ అమ్మకి మందులు తీసుకోవాలి. ఒక వెయ్యి రూపాయలు ఉంటే పంపిం చరా.." అన్న తండ్రి మాటకి ఏమి సమాధానం చెప్పాలో తెలియ లేదు. "సరే నాన్నా.." అంటూ ఫోన్ పెట్టేసాడు. "ఏవండీ రేపటికి బియ్యం నిండుకున్నాయి.. సరుకులు కూడా తేవాలి.." అన్న భార్య మాటలతో బీపీ పెరిగిపోయింధి మాస్టారికి. ఇంతలో "అమ్మగారూ పాలు" అంటూ శీను అరుపుతో మళ్ళీ కథ మొదలు.

జీతాలు రాలేదంటే నమ్మేవారే లేరు కదా! "పనమ్మాయికి, పాలవాడికి, వాచ్‌మన్‌కి, ఫీజులకి, ఈ.ఎం.ఐ.లకి, ఇంటిఖర్చులకి, మందులకి, అన్నిటికి సర్వరోగ నివారిణి ఫస్ట్ తారీఖు" అన్న సినిమా డైలాగు గుర్తొచ్చింది. అపుడు అర్ధం కాలేదు, ఇపుడు జీర్ణం కావడం లేదు. ఇంతలో "ఉందిలే మంచికాలం ముందు ముందునా.." అనే పాట రేడియోలో వినపడేసరికి ఆ మంచి కాలం ఎప్పుడో.. మళ్ళీ ఒకటో తేదీ జీతాల భాగ్యం ఎప్పటికో.. అనుకున్నాడు మనసులో సత్యం.

– ఎం.జోగిరాజు

# నేలకొరిగిన ఉద్యమ శిఖరం



డిసెంబర్ 15వ తేదీ ఉదయం సోషల్ మీడియాలో చిన్న ప్రమాద వార్త. ఆ కారులో సాబ్జీ వున్నారని తెలియగానే చిన్నపాటి గాయాలతో బయటపడతారని అనుకున్నారు. కానీ కొద్దిసేపటికి ఆయన లేరనే వార్త యావత్ ఉద్యోగ ఉపాధ్యాయ లోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. అశ్రునయనాలతో ఆ మహామనిషికి శ్రద్ధాంజలి ఘటించని వారు లేరంటే అతిశయోక్తి కాదు.

డిసెంబర్ 15 శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో అంగన్వాడీల సమ్మె శిబిరాలను సందర్శించి, అక్కడినుండి భీమవరం వెళ్తుండగా ఉండి మండలం చేరుకువాడ వద్ద ఎదురుగా వస్తున్న కారు సాబ్జీ కారును బలంగా ఢీకొట్టడంతో సాబ్జీ నుదుటి భాగంలో, గుండెకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మృతిచెందారు. సాబ్జీ భౌతికకాయాన్ని భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సాయంత్రం వరకు సందర్శన నిమిత్తం అక్కడే ఉంచారు.



పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, కె.ఎస్. లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్. ప్రసాద్, కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్, ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, యుటియఫ్ పతాకాన్ని సాబ్జీ భౌతిక కాయంపై ఉంచి నివాళులు అర్పించారు. ఉద్యోగ ఉపాధ్యాయులు, కార్మిక సోదరులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి తరలివచ్చారు. శాసన మండలి చైర్మన్ కే.మోషేన్ రాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఇతర అధికారులు సాబ్జీ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఉద్యమ నేతకు కడసారిగా కన్నీటి వీడ్కోలు**

సాబ్జీ భౌతికకాయాన్ని డిసెంబర్ 17న ఉదయం 9 గంటలకు ఆశ్రం ఆస్పత్రి నుంచి ఏలూరులోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయానికి తరలించారు. అక్కడ ఎమ్మెల్సీలు కె.ఎస్. లక్ష్మణరావు, ఐ. వెంకటేశ్వర రావు, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సాబ్జీ రెండక్షరాలు – రెండు జిల్లాల పెద్దల సభకు ప్రతినిధి ఆ పేరు వినని, తెలియని ఉద్యోగి, ఉపాధ్యాయుడు లేడని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఉపాధ్యాయునిగా, యుటియఫ్ ఉద్యమ నాయకుడిగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రెండు జిల్లాలకు మాత్రమే పరిమితం కాదు. ఆ పేరు యావత్ ఆంధ్రదేశం తలుచుకునే పేరు సాబ్జీ. నిండైన విగ్రహం, నిలువెత్తు చెదరని చిరునవ్వు, స్ఫూర్తినిచ్చే వచనం, ధైర్యం ఇచ్చే ఆచరణ, రాజీలేని పోరాట ధోరణి, అసలు సిసలైన గోదావరి మనసు వీటన్నిటి కలబోత మహానేత **షేక్ సాబ్జీ.**

అనంతరం ప్రజల సందర్శనార్థం ఇండోర్ స్టేడియంకు తరలించారు. ఇండోర్ స్టేడియంలో ప్రజల సందర్శన తర్వాత సాబ్జీ భౌతికకాయాన్ని సత్రంపాడులోని ఆయన స్వగృహం వద్దకు తీసుకెళ్లారు. సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాలు ముగిసిన అనంతరం భౌతికకాయానికి పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం అంతిమయాత్ర వాహనంలో సాబ్జీ భౌతికకాయాన్ని శ్మశాన వాటికకు తరలించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున జనం మోటార్ సైకిళ్లపై ర్యాలీగా తరలివచ్చారు. 'సాబ్జీ ఆశయాలను సాధిద్దాం' అంటూ అంతిమ యాత్ర పొడుగునా నినాదాలు దద్దరిల్లాయి.

ఉద్యమమే ఊపిరిగా జీవన ప్రయాణం సాగించిన ఆ పోరాటయోధునికి మరణం లేదు. వారి ఆశయాలను, ఆలోచనలను అడుగుజాడలుగా ఆదర్శంగా తీసుకుని నడిచే ప్రతీ కార్యకర్తకు ముందుగా స్ఫురణకు వచ్చే అసలు సిసలైన కామ్రేడ్ సాబ్జీ.

**ప్రముఖుల సంతాపాలు**

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యమంత్రి వై – యస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డిసెంబర్ 15న జరిగి కేబినెట్ సమావేశం ఆయన మృతికి సంతాపం తెలియజేసింది.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, పూర్వ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్. శర్మ, పూర్వ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, సిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ప్రతిపక్ష నేతలు, ఇతర ఉపాధ్యాయ సంఘ నేతలు జి.హృదయరాజు, చిరంజీవి తదితరులు సంతాపం ప్రకటించారు.



# సాబ్జీ ఉద్యమ పయనం

## చివరి శ్వాస దాకా పోరాటమే

1989లో ఉపాధ్యాయుడిగా ఎంపికైన నాటి నుండి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా బాధ్యతలు తీసుకునేవరకు అలాగే 2023 డిసెంబర్ 15 కడసారి ప్రయాణం దాకా పోరాటబాటలోనే షేక్ సాబ్జీ జీవితం సాగింది.

1989 డి.ఎస్.సి. ద్వారా ఎంపికై 1989 ఆగష్టు 2వ తేదీన చాగల్లు మండలం ఊనగట్ల ప్రాథమిక పాఠశాలలో స్పెషల్ టీచర్ గా విధుల్లో చేరారు. 1989 సెప్టెంబర్ 24 నుండి రెగ్యులర్ సెకండరీ గ్రేడు ఉపాధ్యా యునిగా పనిచేసారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారు. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యేవరకు ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేసారు వారి భార్య సుభాని బేగం ప్రస్తుతం పెదపాడు వసంతవాడ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా, కుమారుడు ఆజాద్ హైదరాబాద్ లో సాఫ్టవేర్ ఉద్యోగం చేస్తున్నారు. కుమార్తె ఆసిఫ్ అమెరికాలో ఉంటున్నారు.

**ఉద్యమ నేపథ్యం :**

1990లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్)లో ప్రాథమిక సభ్యునిగా చేరి 1996 జనవరి నుండి జిల్లా కార్యదర్శిగా 2003-04లో జిల్లా అధ్యక్షునిగా, 2005 నుండి 2015 వరకు పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2011 నుండి రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర విభజన అనంతరం 2014 నుండి రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా, 2017 డిసెంబర్‌లో జరిగిన 15వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 2018 మేలో జరిగిన, ఎస్‌టిఎఫ్ఐ ఏడవ మహాసభలో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక య్యారు. రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు అప్పటికి ఐదేళ్ళ సర్వీసు ఉన్నప్పటికీ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని 2021 మార్చిలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రథమ ఓటుతోనే ఘన విజయం సాధించారు.

**శాసనమండలి సభ్యునిగా :**

2021 మార్చి నుండి 2023 డిసెంబర్ 15 వరకు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల ఉద్యమ కార్యాచరణలో మమేకమై పనిచేసారు. గత పాఠశాల విద్యా ప్రిన్సిపల్ కార్యదర్శి, కమీషనర్ ఏకపక్ష, నిరంకుశ వైఖరిపై ధ్వజమెత్తిన తర్వాతనే వారి వైఖరిలో కొద్దిగైనా మార్పు వచ్చింది. ఉపాధ్యాయుల సమస్యల ప్రాతినిధ్యాల్లో సంఘంతోబాటు హాజరయ్యేవారు. 2021 ఆగష్టులో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై జరిగిన ధర్నాలో మండుటెండలో రోడ్డుపైనే 4 గంటలకుపైగా బైటాయింపు చేసారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో సమస్యల కోసం యుటియఫ్ తలపెట్టిన జీపుజాతాలో సీతంపేట నుండి ఎస్.ఆర్.పురం వరకు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను సేకరించడం తోబాటు, ఆ సమస్యల పరిష్కారంలో అధికారులకు ప్రాతినిధ్యం చేసారు.

2023 తూర్పు రాయలసీమ ఎన్నికల్లో తిరుపతి కేంద్రంగా 20 రోజులపాటు యుటియఫ్ కేడర్‌ని కదిలిస్తూ ఉత్సాహంగా పనిచేసారు. ఏలూరు, పశ్చిమగోదావరి డిఆర్‌సి సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలతోబాటు రైతాంగ సమస్యలపై గలమెత్తేవారు. రాజమండ్రిలో కందుకూరి ఆశ్రమం ప్రభుత్వం పరం చేయటంలోనూ, విద్యా సంస్థలను ప్రభుత్వంలో విలీనం చేయడంలోనూ మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలతోబాటు క్రియాశీలక పాత్ర పోషించారు.

కోవిడ్ సమయంలో ఉపాధ్యాయులకు డ్యూటీలను వ్యతిరేకిస్తూనే రక్షణ చర్యలు తీసుకుని ప్రజల సేవలో ఉండాలని ఉపాధ్యాయులను ప్రోత్సహించారు. కోవిడ్‌బారిన పడిన వందలాదిమంది ఉపాధ్యా యులను మరియు వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ఐసోలేషన్ కేంద్రాల్లో చేర్పించి ప్రణాలని నిలబెట్టారు. పలాస నుండి పెనుగొండ వరకు 2022 జులై 25 నుండి 31 వరకు జరిగిన "బడికోసం బస్సు యాత్ర"లో అత్యంత ఉత్సాహపూరితంగా పాల్గొన్నారు. కాకినాడలో జరిగిన జనవిజ్ఞాన వేదిక 17వ రాష్ట్ర ప్లీనం సమావేశాల్లో పాల్గొని ప్రజల్లో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2022 మే నెలలో జరిగిన 8వ జాతీయ ఎస్‌టిఎఫ్ఐ మహాసభల్లో పరిపూర్ణమైన ఆర్థిక సహకారాన్ని అందించారు.

2023 ఆగష్టులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రలో స్వయంగా సైకిల్ తొక్కి విద్యార్థులతో మమేకమై విద్యార్థి సంఘం వెలుగులోకి తెచ్చిన సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేసారు.

శాసనమండలిలో మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలతోబాటు వివిధ రంగాలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావిస్తూనే ప్రత్యేకించి విద్యారంగానికి సంబంధించి పాత పెన్షన్ సాధన కోసం, జిఓ 117 రద్దుకోసం, పాఠశాలల విలీనాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నో ప్రశ్నలను సంధించారు. ఎమ్మెల్సీగా వుంటూనే యుటియఫ్ క్రియాశీలక కార్యకర్తగా, సంఘం చెప్పిన ప్రతి పనిని త్రికరణశుద్ధితో పనిచేసేవారు. అలాగే ప్రజా సంఘాలకు ఆర్థిక పరిపుష్టతను సాధించడానికి తోడ్పడ్డాడు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బాలోత్సవ కార్యక్రమాలు విజయవంతంలో భాగస్వాములయ్యారు.

2023 డిసెంబర్ 9,10 తేదీల్లో ఏలూరు జరిగిన యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ముగింపు సందేశాన్ని ఇస్తూ "తను సంఘం కోసమే కడదాక పనిచేస్తాను...సంఘం కోసం నేను బ్లాంక్ చెక్‌ను ఇస్తున్నాను.... సంఘానికి ఏమి అవసరమో అలా నన్ను వాడుకోండని..." చెప్పారు.

**పోరాడే వారిదే జెండా... పోరాటాలదే విజయం... అని తను పదే పదే చెప్పే స్ఫూర్తిదాయక బాటలో పయనిద్దాం.**

# చివరిదాకా ఉద్యమాల్లోనే...




**పి.బాబురెడ్డి**
యుటియఫ్ రాష్ట్ర
పూర్వ ప్రధానకార్యదర్శి

ఉపాధ్యాయ ఉద్యమనేత, యుటిఎఫ్ పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు మన కామ్రేడ్ సాబ్జి తన జీవితంలో చివరి క్షణం కూడా ఉద్యమం కోసమే వెచ్చించిన ఆదర్శ నేత.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ లో మండల, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్షులుగా అంచెలంచెలుగా ఎదిగి పిడిఎఫ్ పక్షాన టీచర్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సాబ్జి ఉపాధ్యాయులకే కాదు వివిధ ప్రజా సంఘాలకు, ప్రజాతంత్ర ఉద్యమాలకు అందించిన సహాయ సహకారాలు మరిచి పోలేనివి.

తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పోరాడిన సాబ్జి మృతి ఉద్యమాలకు తీరని లోటు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలు, అప్రజాస్వామిక విధానాలను ఉద్యమాల ద్వారా ఎదుర్కోవడం సాబ్జీకి అర్పించే నివాళి అవుతుంది.

1989 డిఎస్సీ ద్వారా స్పెషల్ టీచర్‌గా ఉపాధ్యాయ వృత్తిలో చేరి అనంతరం సెకండరీ గ్రేడ్ టీచర్‌గా, స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశారు. ఉపాధ్యాయ ఉద్యమంలో ఉన్నప్పటికీ పనిచేసిన ప్రతిచోట పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి. స్వంత నిధులతో పాఠశాలల్లో మౌలిక అవసరాలు కల్పించడమే కాదు, పేద విద్యార్థులను ఉన్నత చదువులకు పంపడంలో ఆర్థిక సహకారాన్ని అందించేవారు.

1989లో ఉపాధ్యాయ వృత్తిలో చేరగా 1990లోనే యుటిఎఫ్ సాధారణ సభ్యులుగా చేరి ఉద్యమంలో చురుకైన పాత్ర వహించారు. 1996లో జిల్లా కార్యదర్శిగా 2003 నుండి 2015 వరకు పశ్చిమగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ సీనియర్ నాయకుల స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించేందుకు కృషి చేశారు. 2011 నుండి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర విభజన తర్వాత 2014 నుండి రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఆ తర్వాత 2017 నుంచి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ అభివృద్ధికి కృషి చేశారు. 2018 నుండి ఎస్టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులుగా పని చేశారు. 2021 లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ పక్షాన ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో ఎన్నికయ్యారు. మూడు దశాబ్దాలపైగా ఉపాధ్యాయ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. సమస్యల గురించి చురుగ్గా స్పందించడం, ఉపాధ్యాయుల పట్ల, సంఘాల పట్ల అనుచితంగా వ్యవహరించే అధికారులను ధైర్యంగా ఎదుర్కోవడం, తనదైన శైలిలో స్పాంటేనియస్ పోరాటాలు రూపొందించడంలో సాబ్జీ దిట్ట. ఆయా సందర్భాలలో అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మించడం ఆదర్శనీయం.

రాష్ట్ర స్థాయిలో ఉద్యమాల్ని రూపొందించడం, ప్రత్యక్షంగా పాల్గొని కార్యకర్తల్ని ఉపాధ్యాయులను ఉత్సాహ పరిచి ఉద్యమాల్లోకి సమీకరించడంలో సాబ్జీ పాత్ర కీలకమైంది.

సాబ్జీ అధ్యక్షులుగా, నేను ప్రధాన కార్యదర్శిగా 2017 నుండి కలిసి పనిచేసిన కాలంలో చేపట్టిన ప్రాతినిధ్యాలు, పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు, ఫ్యాప్టోతో కలిసి సిపిఎస్ రద్దు కోసం చేపట్టిన జాతాలలో ఎంతో చక్కని సహకారం అందివ్వడంతో పాటు, తాను స్వయంగా అన్ని జిల్లాల్లో ప్రత్యక్షంగా పాల్గొని స్ఫూర్తి కలిగించారు. ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు సిపిఎస్ జాతాలో మోటార్ బైక్ ర్యాలీలో పాల్గొనడం మర్చిపోలేని ఘట్టం.

2019 ఫిబ్రవరిలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోసం చేసిన పాదయాత్ర యుటిఎఫ్ చరిత్రలో మిగిలిపోయే ఉద్యమం. నిరంతరం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ఎమ్మెల్సీగా అన్ని సంఘాలకు ప్రజాతంత్ర ఉద్యమాలకు అందు బాటులో ఉంటూ పని చేస్తున్న వ్యక్తి.

ఎప్పుడు చిరునవ్వుతో వయసుతో నిమిత్తం లేకుండా అందరితో స్నేహం చేయగలగడం వారికి ఉన్న ప్రత్యేక లక్షణం. మన కాలంలో ఎదుర్కొన్న అత్యంత ప్రమాదకరమైన విపత్తు కరోనా. ఆ సమయంలో సైతం ప్రజలకు సహాయ సహకారాలు అందించడం, పాఠశాలల గురించి మనం చేపట్టిన సర్వే విజయవంతం చేయడానికి ఎంతో కృషి చేశారు.

సాబ్జీ ఉద్యమంలో పాల్గొనేందుకు వారి కుటుంబ సభ్యులు సైతం ఎంతో తోడ్పాటు అందించారు. సాబ్జీ మృతి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు. మన ఉద్యమానికి మంచి నాయకుడిని అందించిన ఆ కుటుంబానికి మన సంఘం తోడుగా నిలవాలి.

సాబ్జీ ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడుగానే గాక, ఎమ్మెల్సీగా తన సేవలు సమాజానికి, విద్యారంగానికి ఉపాధ్యాయ ఉద్యమానికి అందిస్తున్న సమయంలో ఇలాంటి దుర్ఘటన తీరని లోటుని మిగిల్చింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంతృత్వంతో పాలన సాగిస్తూ నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ విద్య ధ్వంసం చేస్తున్నాయి. తమ అప్రజాస్వామిక ధోరణలతో సమస్యలు పరిష్కారం చేయకపోగా ఉన్న సౌకర్యాలు రద్దు చేస్తూ, ఉద్యమాలని అణిచివేసే ఎత్తుగడలతో పాలన సాగిస్తున్నాయి.

మన ఉద్యమానికి మరింత పదును పెట్టాల్సిన సమయంలోనే సాబ్జీ మృతి చెందడం మన ఉద్యమాలకు తీరని లోటు. ఉద్యమాల ద్వారానే ఈ లోటును పూడ్చుకోవాలి. పోరాటాల ద్వారానే ప్రజాస్వామ్య హక్కులను, మన హక్కులను కాపాడు కోవాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాలి.

అందుకోసం అకుంఠిత దీక్షతో ఉద్యమించడమే సాబ్జీకి మనం ఇచ్చే నివాళి. •



# ఉద్యమ సూర్యుడా నీకు మరణం లేదు

**బి.గోపీమూర్తి**, యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి

డిసెంబర్ 15, 2023 ఒక విచారకర దినం. ఉభయ గోదావరి జిల్లాల, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. షేక్ సాబ్జీ పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద కారు ప్రమాదంలో దుర్మరణం పొందడం తో రాష్ట్ర మొత్తం ఉపాధ్యాయ వర్గమంతా దిగ్భ్రాంతికి గురి అయ్యింది.

దేవరపల్లి మండలం గ్రామంలో జన్మించిన సాబ్జీ విద్యార్థి దశనుండే విద్యార్థి సంఘ నాయకునిగా పని చేసారు. 1989లో పెనుగొండ మండలం చిన మిల్లంలో తన ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించి ద్వారకా తిరుమలలో తన ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తాను ద్వారకాతిరుమలలో బదిలీపై వచ్చే నాటికి ఆ మండలంలో ఒక్క యుటియఫ్ సభ్యుడు లేడు. అధికారుల నియంతృత్వ పాలన కొనసాగుతున్న రోజులు. అప్పటి యుటిఎఫ్ సీనియర్ కామ్రేడ్ ఎస్.ఆర్. పోలిశెట్టి సంఘ విస్తరణలో భాగంగా ద్వారకా తిరుమల వెళ్ళినప్పుడు సాబ్జీ భుజానికి యుటిఎఫ్ బ్యాగ్ తగిలించి ఎం.పి.డి.ఓ దగ్గరకు తీసుకెళ్ళి సాబ్జీ ఈ మండలానికి యుటియఫ్ బాధ్యుడని పరిచయం చేశాడు. ఆ ఆనాడు భుజాన వేసుకున్న యుటియఫ్ పోరు జెండా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తన ఊపిరి పోయేవరకు దించలేదు. యుటిఎఫ్‌కి ఒక సభ్యుడు కూడా లేని ద్వారకా తిరుమలలో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఇతర సంఘాలకు ఒక సభ్యుడు కూడా లేని మండలంగా మార్చి చరిత్ర సృష్టించాడు. ద్వారకా తిరుమల మండల కేంద్రంలో యుటియఫ్ భవనాన్ని నిర్మించడంలో కీలక భూమిక పోషించారు.

తదుపరి యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శిగా, పశ్చిమగోదావరి జిల్లా జె.ఎ.సి.కి సెక్రటరీ జనరల్‌గా పనిచేసి ఉపాధ్యాయ ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించారు. నాటి డిఇఓ మధుసూదన రావు ఉపాధ్యా యులపై భారాలు మోపి వేధించే సందర్భంలో 3000మందితో డిఇఓ కార్యాల యాన్ని ముట్టడించడం జరిగింది. ఆ ఉద్యమ సమయంలో సాబ్జీ సస్పెన్షన్‌కు కూడా గురైనారు. ఆ తర్వాత డిఇఓనే సస్పెన్షన్ బేషరతుగా ఉపసంహరించుకోవడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా కలక్టర్ కాటమనేని భాస్కర్ ఒక సమావేశంలో ఉపాధ్యాయులను "కదిలే శవాలు" అని సంబో ధిస్తే ఆ కలక్టర్ తన వ్యాఖ్యలు ఉపసం హరించుకునే వరకు పోరాటం చేసి విజయం సాధించారు.

అప్రెంటీస్ వ్యవస్థ రద్దు పోరాటంలో షేక్ సాబ్జీది ప్రత్యేక స్థానం. 1994 నుండి అప్రెంటీస్ వ్యవస్థ రద్దు కొరకు జరిగిన అన్ని పోరాటాలలో పాల్గొన్న కార్యకర్తలను ఉత్తేజపరిచే వారు. 2008 సం.లో అప్రెంటీస్ వ్యవస్థ రద్దు కొరకు జరిగిన 10వ తరగతి స్పాట్ బహిష్కరణ పోరాటంలో అరెస్టయిన 12మంది ఉద్యమ నాయకులలో ఏ1గా సాబ్జీ ఉన్నాడు. రెండున్నర సం.లు కోర్టు చుట్టూ తిరిగాక కేసు ఎత్తివేయడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు ఉద్యమాలలో అనేక కేసులు ఆయనపై ఉన్నాయి. ఎన్ని కేసులు ఉన్నా యుటియఫ్ జెండాను అగ్రభాగంలో ఉంచడంలో ముందు వరుసలోనే ఉండి పోరాడాడు.

సంఘంలో పెడధోరణులు సంభవించినప్పుడు నాయకుడిగా ఒంటరైనా కార్యకర్తలతో మమేకమై పశ్చిమగోదావరి ఉద్యమాన్ని కాపాడడంలో కీలక భూమిక పోషించాడు. సమైక్యాంధ్ర ఉద్యమం జరిగి నప్పుడు రాష్ట్ర పాలసీని కార్యకర్తలకు వివరిస్తూ సమావే శాలు పెట్టి చైతన్యపరుస్తున్న సందర్భంలో కొన్ని ప్రాంతాల్లో ప్రత్యర్థులు దాడి చేయడానికి ప్రయత్నిస్తే ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి సంఘ పాలసీకి నిలబడ్డాడు. ఉమ్మడి పశ్చిమగోదావరి ఉపాధ్యాయ ఉద్య మానికి పెద్ద దిక్కుగా మారాడు.

శాసనమండలి పునరుద్ధరణ తరువాత 2007లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ విజయంలో కీలకపాత్ర పోషించడంలోనూ, 2015 టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సామాన్య వ్యక్తి రాము సూర్యారావుని నిలబెట్టి శత్రువులకు ఓటమి రుచి చూపించడంలో కీలక భూమిక పోషించారు. 2021లో తానే స్వయంగా పోటీ చేసినప్పుడు మొదటి ఓటుతోనే ఎన్నికై చరిత్ర సృష్టించారు.

2017 శ్రీకాకుళం మహాసభల్లో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అయిన తరువాత సాబ్జీ జోరు రాష్ట్ర ఉద్యమానికి మంచి ఊతం ఇచ్చింది. సిపిఎస్ రద్దు కోసం మరింత దూకుడుగా పోరు సల్పాడు. ఇచ్ఛాపురం నుండి విజయవాడ వరకు జరిగిన మోటార్ సైకిల్‌లో జాతాలో మొదటి నుండి తుదివరకు తనే స్వయంగా మోటార్ సైకిల్ నడిపి కార్యకర్తలను ఉత్తేజ పరిచాడు. 2018 డిసెంబర్‌లో సిపిఎస్ రద్దు కోసం యుటియఫ్ చేపట్టిన పాదయాత్రలో ఏలూరు నుండి జరిగిన పాదయాత్రకు నాయకత్వం వహించి అందరిని ముందుకు నడిపించాడు. సిపిఎస్ రద్దు పోరాటంలో కలక్టరేట్ల ముట్టడి, ఛలో అసెంబ్లీ వంటి అనేక కార్యక్రమంలో పాల్గొన్నప్పు డు కేసులు బనాయించినా వెరవలేదు. ఉపాధ్యాయ సమస్యలు, ప్రధానంగా మున్సిపల్ టీచర్ల బదిలీలు, ప్రమోషన్‌ల జి.ఓ.లు సాధించిన ఘన సాబ్జీకి దక్కుతుంది.

కరోనా సెకండ్ వేవ్ సమయంలో హాస్పటల్స్‌లలో ఆక్సిజన్ లేక, బెడ్స్ లేక ప్రజలు, ప్రజలతోబాటు ఉపాధ్యాయులు చనిపోతూ వుంటే అనేకమందికి హాస్పటల్ మేనేజ్‌మెంట్లతో మాట్లాడి బెడ్స్ ఇప్పించి మెరుగైన వైద్యం అందేలా రోజూ ఫాలో అప్ చేసి వందల ప్రాణాలు కాపాడాడు. యుటియఫ్, ప్రజా సంఘాల ఐసోలేషన్ సెంటర్‌లు అనుమతులు మరియు నిర్వహణకు అధికారులతో నిరంతరం మాట్లాడారు. పోలవరం ముంపు ప్రాంత నిర్వాసితుల కొరకు పోరాటం చేసారు. ప్రజా సంఘాలు చేసే అన్ని పోరాటాలలో అగ్రభాగాన నిలిచిన ఉద్యమ సూరీడు చక్కని చిరు నవ్వుతో సామాన్య కార్యకర్తను కూడా ప్రేమగా మాట్లాడేవాడు.

రాష్ట్ర విభజన అనంతరం యుటియఫ్ ప్రథమ కౌన్సిల్ సమావేశా లను ఏలూరులో అత్యంత ఘనంగా నిర్వహించడంలో కీలకపాత్ర వహించారు. ఇటీవల ఏలూరులో జరిగిన 49వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో కూడా అన్నీ తానై ఏర్పాట్లు చూసుకున్నాడు. కౌన్సిల్‌కు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించడమేగాక దగ్గరుండి ఆతిథ్యమిచ్చాడు. ఈ జ్ఞాపకాలు వెంటాడుతుండగానే కౌన్సిల్ జరిగిన వారం రోజులలోపే ఈ పోరాట యోధుడు మరణించాడంటేనే హృదయం బాధతో బరువెక్కుతోంది. ఉద్యమంలోనే బ్రతికాడు, ఉద్యమంతోనే మరణించాడు. ఉద్యమ సూరీడా సాబ్జీ నీకు మరణం లేదు. ఉద్యమం ఉన్నంత కాలం నవ్వు బ్రతికే ఉంటావు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, విద్యార్థుల గుండె చప్పుడై ఉంటావు. సమస్యల పరిష్కారానికి సాబ్జీ చూపే కసిని నింపుకుని ఆయన ఆశయ సాధనకై శ్రమిద్దాం. అదే ఆ పోరాట యోధుడికిచ్చే ఘనమైన నివాళి. ☐

# జమ్మూ కాశ్మీర్ విలీనం మరియు విచ్ఛిన్నం

**కె.సురేష్ కుమార్**
యుటియఫ్ రాష్ట్ర
సహాధ్యక్షులు

జమ్ము కాశ్మీర్ రాష్ట్రానికి స్వయం ప్రతిపత్తిని కల్పిస్తున్న ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనని, ఆర్టికల్ 370 రద్దు చేస్తూ 2019లో కేంద్రం తీసుకున్న నిర్ణయం సమంజసమేనని ఇటీవల భారత అత్యున్నత న్యాయస్థానం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో జమ్మూ-కాశ్మీర్ విలీనం మరియు విచ్ఛిన్నం పూర్వా పరాలను తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

**కాశ్మీర్ చరిత్ర, సంస్కృతి:**

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం అంటే ఏదైతే భారతదేశంలో భాగంగాను, కాశ్మీర్‌లోని కొంత భాగము పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్నదో ఆ ప్రాంతాలు ఒకప్పుడు జమ్ము కాశ్మీర్ సంస్థానంలో ఉండేవి. ఇందులో భిన్నమైన మూడు ప్రాంతాలు ఉన్నాయి. 54.77 లక్షల జనాభా కలిగిన కాశ్మీర్ లోయ, 44.3 లక్షల జనాభా కలిగిన జమ్మూ మరియు 2.36 లక్షల జనాభా కలిగిన లడక్ ప్రాంతాలు. ఇవేగాక పాకిస్తాన్ వైపు ముజఫరాబాద్ ప్రాంతం, బాల్టిస్తాన్-గిల్గిత్ మరియు హుంజా లోయతో కూడిన ఉత్తరాది ప్రాంతాలు ఉన్నాయి. ఇందులో 1941 జనాభా లెక్కల ప్రకారం మొత్తంగా 77% ముస్లిం జనాభా మరియు 20% హిందూ జనాభా ఉన్నది. చరిత్ర చూస్తే... 1846లో జరిగిన లాహోర్ సంధి ప్రకారం మొదటి ఆంగ్లో-సిక్కు యుద్ధానికి నష్టపరిహారంగా సిక్కులు కాశ్మీర్‌ను బ్రిటిష్ వారికి ధారాధత్తం చేశారు. ఆ తర్వాత మహారాజా గులాబ్ సింగ్ బ్రిటిష్ వారి నుంచి కాశ్మీర్‌ను కొనుగోలు చేశాడు. స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో బ్రిటిష్ రాజు ప్రత్యక్షంగా పాలించిన ప్రాంతాలను బ్రిటిష్ ఇండియా అని, స్వదేశీ రాజు పాలనలో ఉన్న ప్రాంతాలను స్వదేశీ సంస్థానాలు అని అనేవారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చేనాటికి అవిభజిత దేశంలో మొత్తం 562 సంస్థానాలు ఉండేవి. వాటిలోని 3 మినహా 559 సంస్థానాలు భారత్ లో గాని పాకిస్థాన్‌లో కాని విలీనం అయ్యాయి. ఆ మిగిలిన 3 సంస్థానాలు జునాగడ్, హైదరాబాద్ మరియు కాశ్మీర్. అప్పటికి కాశ్మీర్ సంస్థానానికి పాలకుడు మహారాజా హరిసింగ్.

**జమ్మూ కాశ్మీర్ విలీన కథ**

మన దేశాన్ని ఇండియా, పాకిస్తాన్ రెండు రాజ్యాలుగా విడదీసిన మౌంట్ బాటన్ ప్లాన్‌లో స్వదేశ సంస్థానాధిపతులకు ఆయా సంస్థానాల ప్రజల భవిష్యత్తు నిర్ణయించడానికి స్వేచ్ఛ ఇవ్వబడింది. అంటే అవి ఇండియాలో లేదా పాకిస్థాన్‌లో చేరడానికిగాని లేదా స్వతంత్ర రాజ్యాలుగా ఉండటానికిగాని బ్రిటిష్ వారు అవకాశాన్ని కలిగించారు. వాస్తవం చెప్పాలంటే హైదరాబాద్, కాశ్మీర్ లాంటి సంస్థానాధిపతులను ఇండియా లోగాని పాకిస్తాన్లో గాని చేరకుండా స్వతంత్ర రాజ్యాలుగా ప్రకటించుకో వాల్సిందిగా బ్రిటిష్ సామ్రాజ్య వాదులు ప్రోత్సహించారు. ఈ రెండు స్వదేశీ సంస్థానాల ప్రజలను భారతదేశంలోని ప్రజాతంత్ర ప్రధాన స్రవంతి నుండి వేరుచేసి, ఆ తర్వాత వాటిని తమ సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని బ్రిటిష్ వారు కుట్ర పన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చే నాటికి కాశ్మీర్ పాలకుడైన మహారాజా హరిసింగ్ కాశ్మీర్‌ను భారత్‌లోగాని పాకిస్థాన్‌లోగాని విలీనం చేయకుండా స్వతంత్రంగా ఉండా లనుకున్నాడు. జమ్మూ కాశ్మీర్ ను స్వతంత్ర రాజ్యంగా ఉంచడానికి ఆయన మొగ్గు చూపాడు. కనుకనే 1947 ఆగస్టు 15 వరకు ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదు. షేక్ అబ్దుల్లా నాయకత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ అప్పట్లో ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్నది. ఈ ఉద్యమం ఆనాటి ఫ్యూడల్ వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగంగా ఉన్నది. క్విట్ కాశ్మీర్ ఉద్యమాన్ని నడిపినందుకుగాను అబ్దుల్లాను జైలులో పెట్టారు.

కానీ, ఆ సమయంలో కాశ్మీర్‌ను ఇటు రాజు నుండి, అటు విదేశ పరిపాలన నుండి విముక్తి చేయాలన్న లక్ష్యంతో నేషనల్ కాన్ఫరెన్స్ నాయకత్వాన గల ఉద్యమం ప్రజలను బాగా ఆకట్టుకో గలిగింది. అందువలన మహారాజు ఉద్యమ తీరును మార్చలేక పోయాడు. అలాగే దాన్ని అణచివేయలేక పోయాడు. ప్రజాతంత్ర లౌకిక పరమైన భారతదేశంపై వారు అత్యున్నతమైన ఆశలను పెట్టుకున్నారు. పక్కనే ఉన్న పంజాబ్ మత కలహాలతో సతమతమవుతూ ఉన్నప్పటికీ కాశ్మీర్ ప్రజలు మాత్రం సమైక్యతతోను, శాంతితోను ఉన్నారు. సరిగ్గా ఈ కారణంగానే మహారాజు కాశ్మీర్‌ను స్వతంత్ర రాజ్యంగా చేయాలన్న బ్రిటిష్ వారి పథకాన్ని అమలు జరపడంలో విఫలమైనాడు.

ఈ దశలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వాయువ్య రాష్ట్రాల నుంచి పశ్చిమ పంజాబ్ నుండి అనేక సీనియర్ బ్రిటిష్ ఆఫీసర్ల నాయకత్వం లో కొండజాతుల వారితో కాశ్మీర్ పై దాడి చేయించారు. ఈ దురాక్రమణ దారులు తమ ఆశలను నాశనం చేయగలరని ప్రజలు గ్రహించారు. దీనిని అరికట్టేందుకు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు భారత ప్రభుత్వ సహాయం కోసం అర్థించారు. ఆ తర్వాత 1947 అక్టోబర్ 26వ తేదీన కాశ్మీర్ కు సహాయం పొందేందుకు, భారతదేశంలో విలీనం అవ్వడానికి జరిగిన ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. దురాక్రమణదారులతో పోరాడేందుకు భారత సాయుధ బలాలను పంపించకుండా భారత ప్రభుత్వంపై మౌంట్ బాటన్ ఒత్తిడి తెచ్చారు. కానీ ఆయన ప్రయత్నం ఫలించలేదు.

పాకిస్తాన్ నుండి తిరుగుబాటు దారులు, ప్రధానంగా నైరుతి ప్రాంతం నుండి పఠాన్లు, శ్రీనగర్ దరిదాపుల్లోకి వచ్చినప్పుడు మాత్రమే విలీన ఒప్పందంపై మహారాజు సంతకం చేశాడు. నేషనల్ కాన్ఫరెన్స్‌తో ఉన్న ప్రజలు తిరుగుబాటు దారులకు వ్యతిరేకంగా పోరాడారు. వాయు మార్గాన శ్రీనగర్లో దిగిన భారత సైన్యం సాయుధ తిరుగుబాటుదారులను వెనక్కి కొట్టింది. ఈ విధంగా జమ్ము కాశ్మీర్ భారత్‌లో విలీనం అయింది. ఇటువంటి పరిస్థితుల్లోనే రాజ్యాంగ ముసాయిదాను తయారుచేసిన రాజ్యాంగ సభ 370 అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చింది.

**ఆర్టికల్ 370 అనంతర పరిణామాలు**

ఈ ఆర్టికల్ ద్వారా జమ్మూ కాశ్మీర్‌కు భారత యూనియన్‌లోని ఇతర

రాష్ట్రాల కన్నా భిన్నమైన ప్రత్యేక హోదా లభించింది. జమ్మూ కాశ్మీర్ కు రాజ్యాంగ ముసాయిదాను తయారుచేసేటందుకై దానికి ఒక రాజ్యాంగ సభ ఉన్నది. ఈ నూతన రాజ్యాంగం జమ్మూకాశ్మీర్ కు 'సదర్ ఇరియాసత్' (అధ్యక్షుడు), 'వజీర్ ఈ అజం' (ప్రధానమంత్రి) లతోపాటు సొంత పతాకాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. జమ్మూ కాశ్మీర్ కు విస్తృత స్వయంప్రతిపత్తి లభించింది. రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, కమ్యూనికేషన్ రంగంలో మాత్రమే కేంద్రం చట్టాలు చేయగలదు, నిర్ణయాలు తీసుకోగలరు. మిగిలిన అధికారాలన్నీ రాష్ట్ర శాసనసభకు ఉంటాయి. కేంద్ర ప్రభుత్వానికి, కాశ్మీర్ ప్రభుత్వానికి చెందిన ప్రతినిధులు సంతకాలు చేసిన 1952 నాటి ఢిల్లీ ఒప్పందం ప్రత్యేక హోదాలో ఉన్న ఇతర నిర్దిష్ట లక్షణాలను నిర్వచించింది. ఈ ఒప్పందాన్ని జమ్ము కాశ్మీర్ రాజ్యాంగ సభ ఒక తీర్మానం ద్వారా ఆమోదించినప్పటికీ అలానే భారత పార్లమెంట్ కూడా ఆమోదించినప్పటికీ, ఇది అమలుకు నోచుకోలేదు. జమ్మూ కాశ్మీర్ ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లాకు, కేంద్రానికి మధ్య అప్పటినుంచి అంతరం పెరగసాగింది. ఆ నేపథ్యంలోనే 1953లో షేక్ అబ్దుల్లాను కేంద్రం అరెస్టు చేసింది. ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. తద్వారా తీవ్రవాద పెరుగుదలకు దారితీసింది.

**జమ్మూ ప్రజా పరిషత్ పాత్ర**

భారతదేశంలో తొలిసారిగా భూపంపకాన్ని జమ్మూ కాశ్మీర్లోని నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం చేపట్టింది. ఎలాంటి పరిహారాన్ని చెల్లించకుండానే భూస్వాముల వద్ద ఉన్న భూములను సాగు చేసే కౌలుదారులకు పంచిపెట్టింది. రుణాలకు బోర్డులను ఏర్పాటు చేసింది. నిత్యావసర వస్తువుల దిగుమతికి, సరుకుల ఎగుమతికి సొంత రవాణా సంస్థను ఏర్పాటు చేసుకున్నది. కాశ్మీర్ కు రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఆ రాజ్యాంగ నిర్ణయ సభను ఏర్పాటు చేసింది.

అయితే అభివృద్ధి నిరోధకులంతా నేటి ఆర్ఎస్ఎస్ మరో రూపం అయిన 'జమ్మూ ప్రజా పరిషత్' వెనుక సమీకృతమై, కాశ్మీర్ ప్రభుత్వానికి, రాజ్యాంగ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించారు. భారత రాజ్యాంగాన్ని మొత్తంగా జమ్మూ కాశ్మీర్ కు వర్తింపజేయాలని, అలా కాని పక్షంలో జమ్మును కాశ్మీరు నుండి విడదీసి భారతయూనియన్‌లో దాన్ని 'బి' రాష్ట్ర హోదాతో విలీనం చేయాలనేది ప్రజా పరిషత్తు ఆందోళన, ప్రధానమైన డిమాండ్. కాశ్మీర్ రాజ్యాంగాన్ని, భూ సంస్కరణ లను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. కాశ్మీర్‌కు, ఇండియాకు ఒకే ప్రెసిడెంట్, ఒకే జెండా ఉండాలని ప్రజా పరిషత్ కోరే మరో డిమాండ్. నిజానికి ఇందులో చిత్తశుద్ధి లేదు. కారణమేమంటే మహారాజ పతాకం తోపాటు భారత పతాకం కూడా ఉంటే అభ్యంతరం లేదని, మహారాజ పతాకం స్థానంలో త్యాగానికి, పోరాటానికి ప్రతిబింబం అయినటువంటి పతాకాన్ని నెలకొల్పినప్పుడే భారత పతాకం ఒక్కటే ఉండాలని వీరి వాదన. వాస్తవానికి గాంధీజీ హత్య జరిగేంతవరకు ఆర్ఎస్ఎస్ రూపంలోనే వున్న ఈ సంస్థ గాంధీజీ హత్యానంతరం ఆర్ఎస్ఎస్ నిషేధం కారణంగా జమ్మూ ప్రజా పరిషత్తుగా మారింది. ఇదంతా అప్పటి జనసంఘ్ అధ్యక్షుడుగా ఉన్న పండిత ప్రేమ్ నాథ్ డోగ్రా నాయకత్వాన సాగింది.

**ఆర్టికల్ 370 రద్దు**

ఆర్టికల్ 370 అమలు నానాటికి బలహీనపడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అంతరాలను పెంచుతూ, ప్రజల్లో ఆందోళన పెంచుతున్న నేపథ్యంలో 1975 ఫిబ్రవరి 25న షేక్ అబ్దుల్లా, ఇందిరాగాంధీల మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారం 'జమ్మూ కాశ్మీరు భారత దేశంలో ఒక యూనిట్' గా పేర్కొనబడింది. దేశ ప్రాదేశిక సమగ్రతకు సంబంధించిన ఏ సమస్య పై అయినా శాసనాలు చేయగల అధికారం పార్లమెంటుకు ఇవ్వబడింది.

అదే విధంగా సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ తదితర కేంద్ర ప్రభుత్వ శాసనాలన్నీ జమ్మూ కాశ్మీర్‌కు కూడా వర్తించేలా చేశారు. ఇంక ఇప్పుడు కాశ్మీర్‌కు మిగిలింది ప్రత్యేక రాజ్యాంగము, ఒక జెండా, ఆస్తుల రక్షణ మాత్రమే. ఇది ఏ విధంగానూ భారతదేశ సార్వభౌమాధికారానికి లేదా దేశ సమైక్యతకు భంగం కలిగించేవి కావు. అయినా బిజెపి తన అజెండా లక్ష్యాలు అయినటువంటి హిందూ మతోన్మాదంతో రాజ్యాధికారము స్థిరపరచుకోవడం, కార్పొరేట్లకు దోచి పెట్టడం... ఈ లక్ష్యాలను నెరవేర్చుకునే క్రమంలో 370 ఆర్టికల్‌ను ఏకపక్షంగా రద్దు చేసింది. వాస్తవానికి ఇటువంటి నిర్ణయం తీసుకునేటప్పుడు ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం కావాలనేది ఆర్టికల్ 370 చెప్పినప్పటికీ దాన్ని తుంగలో తొక్కింది. ఆ సమయానికి రాష్ట్ర అసెంబ్లీని లేకుండా రద్దు చేసి, రాష్ట్రపతి పాలన పెట్టి, రాష్ట్ర అసెంబ్లీ అధినేతగాను, 370 ఆర్టికల్ కు అధిపతిగాను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను ఉపయోగించుకుని పార్లమెంటు తీర్మానం కూడా లేకుండా నేరుగా రాష్ట్రపతి చేత 370 ఆర్టికల్ రద్దు చేస్తూ గెజిట్ విడుదల చేయించింది. ఆ తర్వాత పార్లమెంటులో జమ్మూ కాశ్మీర్ పునర్విభజన బిల్లు పెట్టి దాన్ని జమ్ము, కాశ్మీర్, లడక్ మూడు ప్రాంతాలుగా విభజించింది.

**ప్రస్తుత పరిస్థితి**


విలీనం చేసేటప్పుడు ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నెరవేర్చనందువల్ల, ఒప్పందాలు అమలు చేయకపోవడం వల్లనే ఆ రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితి, అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి. వాస్తవానికి మొదటి మూడు దశకాలు ఇలాంటి ఉగ్రవాదము, తీవ్రవాదము లేదు. ఆ తర్వాత కేంద్రము ఆ రాష్ట్రం పైన ఆధిపత్య ధోరణి ప్రదర్శించడం కారణంగా అరాచకం మొదలైంది. ఇప్పుడు 370 ఆర్టికల్ రద్దుతో సమస్యకు పరిష్కారం దొరికిందని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది. ఆర్టికల్ 370 రద్దుచేసి ఇప్పటికి 4 సంవత్సరాలు దాటినా తీవ్రవాదం, ఉగ్రవాద పరిస్థితులు ఏమాత్రం తగ్గుముఖం పట్టలేదు. ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ల పైన విచారణ జరిగిన పిదప భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదు మందితో కూడిన ధర్మాసనం కేంద్రం చేసినటువంటి ఆర్టికల్ 370 రద్దు సరైంది అని తీర్పు చెప్పింది.

**ముగింపు**

ఈ సమస్యను కేవలం రాజ్యాంగబద్ధమైన సమస్యగా చూస్తూ రాజ్యాంగ పరిభాషలో ముగింపు పలికినంతమాత్రాన జమ్మూ కాశ్మీర్ లోని సమస్యలు పరిష్కారం కావు. విలీనం అయినప్పటికీ ఆనాటి ప్రజల ఆకాంక్షలు, ఆ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు వారి అభద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజాస్వామ్య ప్రక్రియను తిరిగి పునర్ నిర్మించి భారతదేశంలోని యావత్తు ప్రజలు తమ వెనక ఉన్నామన్న భరోసా కల్పిస్తే తప్ప అసలు సమస్య పరిష్కారం కాదు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం తో పాటు వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాతంత్ర శక్తులు, లౌకిక శక్తులు కృషి చేయాలి. •

# పోరుబాటకు సిద్ధం

**- కె.ఎస్.ఎస్.ప్రసాద్**




గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకు రావలసిన ప్రయోజనాల కోసం ఎదురు చూపులు చూడవలసిన పరిస్థితి నెలకొంది. ఆశించిన ప్రయోజనాలు నెరవేరకపోగా నెలసరి వేతనాల కోసం రోజుల తరబడి ఎదురుచూడవలసిన దుస్థితి.

"నేను ఉన్నాను.. నేను విన్నాను.... నేను చూసాను.... మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తాను...." ఇవీ అధికారంలోకి వచ్చేముందు ముఖ్యమంత్రి ప్రతీసభలో చెప్పిన మాటలు. హామీలన్నిటినీ "నవరత్నాలు" పేరిట మేనిఫెస్టో రూపొందించి అది తనకు బైబిలు, ఖురాన్, భగవద్గీతతో సమానమని, దానిలో ప్రతీ ఒక్క హామీని నెరవేరుస్తానని, "మాట తప్పను... మడమ త్రిప్పను..." అంటూ ప్రజలను నమ్మించారు. గత ప్రభుత్వం ఉద్యోగులను అణచివేసిందని, తమ ప్రభుత్వమొస్తే ఉద్యోగులు నిర్భయంగా పనిచేసే వాతావరణం కల్పిస్తానని, స్నేహ పూరిత వాతావరణంలో ఉద్యోగులకు తోడుగా నిలుస్తామని ఉద్యోగులనూ నమ్మించారు.

27% ఐ.ఆర్, సకాలంలో పిఆర్‌సి అమలు, రావలసిన సమయానికి డిఏలు, బకాయిలు చెల్లింపు, పాత పెన్షన్ పునరుద్ధరణ, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంపు, ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, పెన్షనర్ల బాగోగులకు జిల్లాల వారీ కమిటీలు... అంటూ అరచేతిలో స్వర్గం చూపించారు. ఆయన మాటలు విశ్వసించి ఆయన గెలుపుకు ఉద్యోగులు సహకరించడంతో అధికారమూ చేబట్టారు. అధికారంలోకి రాగానే 27% ఐ.ఆర్. అమలు, పాత పెన్షన్ పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేయడంతో ఉద్యోగుల ఆశలు రెట్టింపు అయ్యాయి.

> ఏ నినాదం వెనుక ఏ స్వార్థ ప్రయోజనాలు దాగున్నాయో తెలుసుకోలేనంతకాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు
>
> **- లెనిన్**

నాలుగున్నర సంవత్సరాల పాలన తర్వాత ప్రభుత్వం పట్ల ఉద్యోగుల్లో, ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి నెల కొంది. పిఆర్‌సి అమలు, సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపుతో బాటు ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, క్రొత్తగా 2.8 లక్షల ఉద్యోగాలు సృష్టించామంటూ అధికార పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. అయినా ఉద్యోగుల్లో, ఉపాధ్యాయుల్లో ఎందుకు అసంతృప్తి నెలకొంది? దీనికి కారణాలు ఏమిటి? అనేది కూడా పరిశీలించాలి.

ఈ నాలుగున్నర యేళ్ల కాలంలో ఈ ప్రభుత్వం ఏమి చేసిందనేది ఒకసారి పరిశీలిస్తే ...

(1) అధికారంలోకి రాగానే 27% ఐ.ఆర్. ఇచ్చారు. కాని ఏ పిఆర్‌సి చరిత్రలో లేనట్లుగా ఇచ్చిన 27% ఐ.ఆర్.కంటే తక్కువ 23% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు చేసారు. హెచ్‌ఆర్‌ఏ, అలవెన్సులు, అడిషనల్ క్వాంటం వంటి రాయితీలు తగ్గించారు. పిఆర్‌సి, దానికి ముందు ఇవ్వవలసిన డిఏ అరియర్లు ఇంతవరకు ఇవ్వనేలేదు.

(2) *"ఎప్పుడైతే గవర్నమెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల ముఖంలో చిరునవ్వు కనిపిస్తుందో అప్పుడు ఆ ఉద్యోగస్తులు రెట్టించిన ఉత్సాహంతో పేదవాడికి మంచి చేయడానికి ఆరాటపడే పరిస్థితి వస్తుంది. ఆ ప్రతీ ఉద్యోగి ముఖంలో చిరునవ్వు కనిపించే దానికోసం, సంతృప్తి స్థాయిలో పనిచేసే విధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఖచ్చితంగా సిపిఎస్ రద్దు చేస్తాం...వారం రోజుల్లో పాత పెన్షన్ పునరుద్ధరిస్తాం.."* అంటూ చెప్పిన మాటలు అమలు చేయకపోగా లోతుపాతులు తెలియక ఇచ్చిన హామీగా తప్పించుకోజూసారు. ఇచ్చిన హామీ నెరవేర్చాలంటూ ఉద్యమాలు చేస్తే 33% పెన్షన్ గ్యారంటీ అన్నారు. ఎన్నికలు ముంగిట్లోకి వచ్చిన తర్వాత 50% పెన్షన్ ఇస్తామం టున్నారు. బోనస్‌గా డిఏ కూడా ఇస్తారట. అంతేగాని, పాత పెన్షన్ పునరుద్ధరించేదానికి సిద్ధపడడం లేదు. గ్యారంటీలేని పెన్షన్ మాకు వద్దని ఉద్యోగులు మొత్తుకున్నా అమలు చేయడానికి సిద్ధ పడుతున్నారు.

> ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు చెప్పేవి 100కు 96% అబద్దాలే ఉంటాయి. నమ్మినావంటే మోసపోతావు జాగ్రత్త!!

(3) అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ పట్ల ఆ ఉద్యోగులు భ్రమచెందారు. ఆర్‌టిసి ఉద్యోగులందరూ ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు అనడంతో తరువాయి వంతు తమదేనని సంబరపడ్డారు. దీనికితోడు ప్రభుత్వం వివిధ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరి లెక్కలు తీసింది. తర్వాత ఒక్కో షరతు విధిస్తూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య కుదిస్తూ వచ్చింది. చివరిగా 10,117మందికి కుదించి దానిని కూడా మరింత తగ్గించే ప్రయత్నం చేసింది. అయితే ఉద్యోగుల ఒత్తిడి మేరకు 10,117మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేసి మిగిలిన 48వేలమంది నోట మట్టికొట్టింది. మొత్తం కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో 20%కంటే తక్కువమందిని రెగ్యులరైజ్ చేసి మొత్తం కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు.

(4) సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామంటూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో ఆశలు రేకెత్తించి, కనీస వేతన స్కేలు అమలు చేయమంటే రేపు, మాపు అంటూ వాయిదాలు వేసుకుంటూ వచ్చింది. చివరకు వారిని సమ్మెబాట పట్టించింది.

(5) అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతియేటా జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల ఖాళీలన్నీ భర్తీ చేస్తామన్నది మరో హామీ. నాలుగున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికలకు ముందు కేవలం గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి మాత్రం నోటిఫికేషన్ జారీ చేసారు. వేలాది పోస్టులు ఖాళీగా వున్నా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి ఒక్క DSC కూడా ప్రకటించలేదు. పైగా తన అవసరాల కోసం సృష్టించుకున్న వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగ వ్యవస్థలను ప్రభుత్వ నియామకాలుగా చూపుతున్నారు.

ఇక డిఏలు, బకాయిల సంగతి చెప్పనే అక్కర్లేదు. గత ప్రభుత్వాల హయాంలో డిఏలు సకాలంలో ఇవ్వకపోయినా పిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరండరు లీవు వంటి బకాయిలు కనీసం 4,5 నెలలకైనా ఇచ్చే పరిస్థితి ఉండేది. ఈ ప్రభుత్వ హయాంలో పిఆర్‌సికు ముందు ఇవ్వవలసిన 5 డిఏలను 11వ పిఆర్‌సిలో ముద్దచేసి అదే పెంపు అన్నట్లు చూపారు. జనవరి, 2022లో ఇవ్వవలసిన 22.75% డిఏను జూలై 2023లో, జూలై 2022 నుండి ఇవ్వాల్సిన 26.39% డిఏను నవంబరు 2023లో ఇచ్చారు. ఇంకా జనవరి 2023 నుండి 30.03%, జూలై 2023 నుండి 33.67% రెండు డిఏలు ప్రకటించాల్సి వుంది. ఇవి ఎప్పుడు ప్రకటిస్తారో, అరియర్లు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి.

ఇక ఉద్యోగులకు పిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరెండరు లీవులు తదితర బకాయిలు ఏవీ సకాలంలో చెల్లింపుకు నోచుకోవడం లేదు. వేల కోట్ల రూపాయలు బకాయిలు పేరుకున్న సందర్భంలో మార్చి నెలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు 3వేల కోట్ల రూపాయలు మాత్రం విడుదల చేసారు. మిగిలిన బకాయిలు 2 వాయిదాలలో సెప్టెంబరులోగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కాని డిసెంబర్ ముగిసి క్రొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టినా బకాయిల చెల్లింపు ఊసేలేదు.

ఉన్న సమాచారం మేరకు పిఆర్సి, ఆనాటికి గల డిఏ బకాయిలు రూ.7,382 కోట్లు, పిఆర్‌సి అమలు తర్వాత ఇచ్చిన 2 డిఏల అరియర్లు రూ.4,884 కోట్లు, ఉద్యోగుల పిఎఫ్ బకాయిలు 1000 కోట్లు (సుమారుగా), ఏపిజిఎల్ఐ 330 కోట్లు, సరెండరు లీవులు తదితర బకాయిలు సుమారు 4,500 కోట్లు మొత్తంగా 18వేల కోట్లకు పైబడి బకాయిలు పేరుకుపోయాయి. ఇవికాక సిపిఎస్ ఉద్యోగుల ఖాతాలకు జమ చేయవలసిన ప్రభుత్వ వాటా మరో 2,500 కోట్లు ఉంది.

రావలసిన బకాయిలపై గళమెత్తినపుడల్లా జీతాల చెల్లింపు ఆలస్యం చేయడం, చివరకు జీతాలు వస్తే అదే పదివేలు అని ఉద్యోగులు అనుకునే స్థితికి నెట్టివేయడం పరిపాటిగా మారింది. అంతేగాదు ప్రతీ నెలా ఉద్యోగుల జీతాలు చెల్లింపుకే అప్పులు చేస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు. మరోవైపు తమ ప్రభుత్వ చర్యల వల్లనే రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం గత 5యేండ్ల కాలంలో రెట్టింపు అయ్యిందని చెబుతున్నారు. 2018-19 నాటికి గత ప్రభుత్వ హయాంలో రూ.1,54,031తో దేశంలో 17వ స్థానంలో వున్న రాష్ట్రం, 2022-23 నాటికి రూ.2,19,518తో 9వ స్థానానికి ఎగబ్రాకిందని చెబుతున్నారు. 2022-23లో జాతీయ తలసరి ఆదాయం రూ.1,72,000కంటే రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 47,518 ఎక్కువ అన్నమాట. ఈ నేపథ్యంలో రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుతూంటే అప్పులు ఎందుకు చేస్తున్నారు అనేదానికి సమాధాపం లేదు. వీటన్నిటిని పరిశీలిస్తే ఉద్యోగులకు ఒకమాట... బయట ప్రపంచానికి మరోమాట. వీటిలో దేనిని నమ్మాలి?...

ఈ నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఇచ్చిన ప్రాధాన్యత అభివృద్ధిమీద దృష్టి పెట్టలేదన్నది వాస్తవం. సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే అభివృద్ధి మీద, ఆర్థిక పరిపుష్టి మీద దృష్టి పెట్టవలసిన ప్రభుత్వం తన పథకాల అమలుకు కావలసిన అప్పుల కోసం కేంద్ర ప్రభుత్వ కీలుబొమ్మగా వ్యవహరిస్తోంది. మోడీ మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తామన్న మాటలు ప్రగల్భాలుగానే మిగిలిపోయాయి. జాతీయ నూతన విద్యా విధానం-2020ను బిజెపి పాలిత రాష్ట్రాలకంటే తానే ముందుగా అమలు చేసింది. స్మార్ట్ మీటర్లు, చెత్త పన్ను, కరెంట్ చార్జీల పెంపు ఒక్కటేమిటి సమస్తం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే అమలు చేస్తున్నది. అందుకే సిపిఎస్‌ను రద్దు చేయకుండా జిపిఎస్ పేరుతో మసిపూసి మారేడుకాయ చేసింది.

గతంలో ఉద్యోగులు ఏ సమస్యపై అయినా ఉద్యమిస్తే పాలకులు ఆ,యా వర్గాలను పిలిచి సమస్యలపై చర్చించేవాళ్లు. ఏదో ఒక మేరకు పరిష్కారం చూపే వాళ్లు. ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఉద్యోగులు, ముఖ్యంగా ఉపాధ్యాయుల పట్ల అణచివేత వైఖరే ప్రదర్శిస్తున్నది. ఏ ఆందోళన చేపట్టినా నోటీసులు జారీ చేయడం, ఆరెస్టు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నది. చివరకు ఏ ప్రాంతంలోనైనా ముఖ్యమంత్రి పర్యటన ఉంటే ఆ ప్రాంతంలో ఉపాధ్యాయ సంఘ నేతలను ముఖ్యంగా యుటియఫ్ నాయకులను నిర్బంధిస్తున్నారు. ఈ చర్యలు ఉద్యోగుల పట్ల స్నేహపూరిత వాతావరణంలో చేస్తున్నవేనా? అందుకే ఉద్యోగుల్లో, ఉపాధ్యాయుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తి ఏర్పడింది.

మరోవైపు ప్రభుత్వపు మోసకారి తనాన్ని క్రమంగా ఉద్యోగులు గ్రహిస్తున్నారు. ఈనాడు చిరుద్యోగులు, రేపు మరిన్ని ఉద్యోగ వర్గాలు ఒక్కటొక్కటిగా పోరుబాట పడుతున్నారు. ఆ పోరుబాటలో మనమూ భాగస్వాములం కావాలి. మన హక్కులు, రాయితీలు కాపాడుకోవాలి. మనకిచ్చిన హామీలు సాధించుకోవాలి.

*** పోరాడితే పోయేదేమీ లేదు. బానిస సంకెళ్ళు తప్ప ***



# రాష్ట్రంలో సమ్మె సైరన్

వి.రాంభూపాల్

వ్యక్తిగత, కుటుంబ సభ్యులపై దూషణలు, అతి జుగుప్సాకరమైన బూతులు, కులాల చిచ్చులు, రాజకీయ దాడులు-ప్రతిదాడులు, కోర్టులు, కేసులు, జైళ్లు ఇవే గత కొద్ది రోజుల క్రితం వరకు ఆంధ్రనాట ప్రధాన రాజకీయ పార్టీల అజెండాలు. అధికారం కోసం ఇలా దిగజారడం ఏమిటని పెద్దలు, రాజకీయమంటే ఇలా వుంటుందా అని యువతరం నివ్వెరపోతున్న వేళ రాష్ట్రంలో కష్టజీవుల సమ్మె సైరన్ మ్రోగింది. చెత్త చెదారాలన్నింటిని ఉప్పెన వచ్చి ఊడ్చేసినట్లు అన్ని పార్టీల నేతల నోట రాజకీయాల బదులు కార్మికులు, శ్రమజీవుల గురించి మాట్లాడేటట్లు ఈ సమ్మెలు చేయగలుగుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో స్వల్ప వేతనాలతో బతుకులీడుస్తున్న అంగన్‌వాడీ, మున్సిపల్, గ్రామ/ వార్డు సచివాలయ వాలంటీర్లు, సమగ్ర శిక్ష తదితర రంగాల్లోని చిరుద్యోగులు ఆందోళనబాట పట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది. లక్ష మందికి పైగా అంగన్‌వాడీ మహిళలు, 26వేలమంది పైగా సమగ్ర శిక్ష ఉద్యోగులు, 30వేలమంది పైగా మున్సిపల్ కార్మికులు మొక్కవోని దీక్షతో సమ్మె చేస్తున్నారు. వాస్తవంగా గత సంవత్సరంలోనే ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరుబాట పట్టారు. కాని ఆ ఉద్యమం తర్వాత ఉద్యోగులను, ఉపాధ్యాయులను అనేక రకాలుగా పాలకులు వేధిస్తున్నారు. నోటీసులతో, ఎఫ్ఐఆర్ లతో భయభ్రాంతులను చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక ఎవరూ ఆందోళన బాటపట్టరు, అంతా ప్రశాంతం అనుకుంటున్న వేళ రాష్ట్రంలో వరుస సమ్మెల సైరన్ మారుమ్రోగుతోంది.

అంగన్‌వాడీలతో మొదలైన ఈ సమ్మెల పరంపరలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు చేరారు. ఇంకా ఆశా వర్కర్లు, వాలంటీర్లు, వివిధ ప్రభుత్వ విభాగాలలోనే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు పోరుబాటకు సిద్ధమవుతున్నారు. ఇదే బాటలో మరికొందరు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సమ్మె చేస్తున్న, లేదా పోరాటాలకు సిద్ధపడుతున్న వారి మొదటి డిమాండ్ తమకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని, రెండవ డిమాండ్ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం "సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని".... అంతే తప్ప వీటిలో గొంతెమ్మ కోర్కెలు ఏమీ లేవు.

ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలు చేసేసామని నేతలు చెబుతుంటే మాకిచ్చిన హామీల మాటేమిటని కార్మికులు, ఉద్యోగులు అడుగుతున్నారు. 'ఇప్పుడు అమలు చేయకపోతే ఇంకెప్పుడు' అని పోరుబాట పట్టారు. సినిమాలో చెప్పినట్లు నిశ్శబ్దం భయంకరంగా వుంటుందో లేదో కాని వాస్తవం అంతకంటే భయంకరమైంది. దాన్ని ఎంత దాచాలని చూసినా అది దాగదు. సమయానుకూలంగా అది బయటకు వచ్చి తన విశ్వ రూపాన్ని చూపుతుంది. నేడు ఆంధ్రరాష్ట్రంలో ఆ వాస్తవాలే కార్మిక, ఉద్యోగుల చేత సమ్మె సైరన్ మ్రోగించింది. ఆంధ్ర రాజకీయాలను కార్మికుల, శ్రమజీవుల మార్గం పట్టించింది.

రాజకీయం అంటే ప్రజాసేవ అనే అర్థం మారిపోయి చాలా కాలమైంది. పేదరికం, దారిద్ర్యం, సాంఘిక వివక్ష లాంటి అనేక రుగ్మతల కంబధహస్తాల్లో చిక్కుకున్న అత్యధికులకు సేవచేయడం, వారి జీవితాలను మెరుగుచేయడమే మనిషి పుట్టుకకు పరమార్థమని, అందుకు రాజకీయం, తద్వార వచ్చే పదవులు వినియోగించాలని పూర్వతరం భావించింది. అందుకే వారు సుఖసౌఖ్యాలను, ఆస్థులను, వారసులను అన్నింటిని వదులుకొని ప్రజాసేవ చేశారు. ఆదర్శనీయులుగా చరిత్రలో మిగిలారు. లక్షలాది జనం గుండెల్లో చెదరని ముద్ర వేశారు. కాలం మారిందనే పేరుతో విలువల వలువలు ఊడదీసే నేతలే నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారు. తమ అక్రమాలకు, అవినీతికి, దోపిడికి, దౌర్జన్యానికి, అక్రమ సంపాదనలకు ప్రజల్లో వచ్చిన మార్పులే కారణమని సిగ్గువిడచి సమర్థించుకుంటున్నారు. నాటి నేతలకు జాతీయోద్యమ స్ఫూర్తి, ప్రపంచ పరిణామాలు ఆదర్శంగా ఉన్నాయి. నేటి నేతలకు ప్రపంచబ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలు అవి నేర్పిన అబద్ధాలు, అక్రమాలు, అవినీతి మార్గదర్శకంగా ఉన్నాయి. అందుకే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కష్టాల గురించి మాట్లాడి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సుఖాలు మాత్రమే చూసుకుంటున్నారు. అధికారం కోసం ఎన్ని అబద్ధాలైన, ఎన్ని హామీలైన ఇవ్వాలి, అధికారం వచ్చాక ప్రజలను, కష్టజీవులను అణచివుంచాలన్నది నేటి నేతల విధానంగా మారింది.

**సమ్మెలకు ఎవరు కారణం?**

తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే "అన్ని శాఖల్లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ వీలైనంత ఎక్కువమందిని రెగ్యులరైజ్ చేస్తాం. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం తీసుకువస్తాం... అంగన్‌వాడీ ఉద్యోగులకు తెలంగాణా కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తాం"అంటూ ముఖ్యమంత్రి వాగ్దానాలు చేశారు. కాని, ఆచరణలో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు 11వ పిఆర్‌సి అమలుకు ఉద్యమించిన సందర్భంలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ అంగన్‌వాడీ సమస్యల గురించి ప్రస్తావించినప్పుడు వారందరికీ సరైన సమయం లో జీతాలు పెంచుతామని చెప్పారు. శాసనమండలిలో ఎమ్మెల్సీలు ప్రశ్నించినా అదే చెప్పారు. ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్నా సంఘాలను పిలిచి

కనీసం మాట్లాడకపోయేసరికి తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట పట్టకతప్పలేదు. అందుచేత సమ్మెలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

**అసత్యాలు, అర్ధసత్యాలు :**

2019 ఎన్నికల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్‌వాడీ వర్కర్లకు తెలంగాణకంటే రూ.1000లు అదనంగా ఇస్తామని వాగ్దానం చేసారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జూలై 2019లో అంగన్‌వాడీ వర్కర్ వేతనం రూ.10,500 నుండి రూ.11,500కు, మినీ వర్కర్‌కు, హెల్పర్‌కు రూ.6,000 నుండి రూ.7,000కు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చారు. కాగా, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ పేరిట కొన్ని దిన పత్రికల్లో వాణిజ్య ప్రకటనలలో తమ ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్ వేతనం రూ.7000 నుండి రూ.11,500కు పెంచినట్లు, మినీ వర్కర్‌కు రూ.3,500 నుండి రూ. 7,000కు పెంచినట్లు అసత్యాలు, అర్ధ సత్యాలు వండి వార్చారు.

తెలంగాణలో వర్కర్‌కు రూ.13,650, మినీ వర్కర్‌కు, హెల్పర్‌కు రూ.7,800 ఇస్తున్నారు. అంటే పొరుగు రాష్ట్రం కంటె వర్కర్‌కు రూ. 2,150, మినీ వర్కర్‌కు, హెల్పర్‌కు రూ. 800లు తక్కువ. తెలంగాణలో మిని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చారు. రూ. 1800లు వేతనం పెంచుతామని కొత్త ప్రభుత్వం ప్రకటించింది. తనకు తాను తెలంగాణ పోలికతెచ్చి మాట ఇచ్చి నేడు మాట తప్పడం ఏమిటని అంగన్‌వాడీలు అడుగుతున్నారు.

అంగన్‌వాడీలకు 5లక్షల రూపాయలు గ్రాట్యుటీ చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును మన రాష్ట్రంలో అమలు చేసి తమకు గ్రాట్యుటీ చెల్లించాలనీ అంగన్‌వాడీలు అడుగుతుంటే కేవలం లక్ష రూపాయలకు మాత్రమే పెంచుతామంటున్నారు. అంగన్‌వాడీ నాయకులను చర్చలకు పిలిచి ముఖ్యమంత్రికి మహిళల మీద ప్రేమ ఉంది సంక్రాంతి వరకు సమ్మెను ఆపండి అని సూక్తిరత్నావళి బోధించాలని చూస్తున్నారు. అయినా ఈ సమ్మె రాత్రికి రాత్రి చేసింది కాదు... గత నాలుగున్న రేళ్ళుగా అనేక వినతి పత్రాలు సమర్పించారు. ధర్నాలు, ఛలో విజయవాడలు నిర్వహించారు. త్వరలో ఎన్నికలు రానున్నాయని ఒకవైపు ముఖ్యమంత్రి చెబుతుంటే, మరోవైపు మరోవైపు మంత్రులు సంక్రాంతి వరకు ఆగమనడంలోని ఆంతర్యాన్ని అంగన్‌వాడీ సంఘాల నాయకులు గుర్తించారు. ఇప్పుడు పరిష్కరించకపోతే ఇంకెప్పుడు అని పట్టుదలతో సమ్మెను కొనసాగిస్తున్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులు 10 రోజులకు పైగా సమ్మె చేస్తున్నారు. విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న వీరికి పిఆర్సీ అమలు చేయకుండా, నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మినిమం టైమ్ స్కేల్ అమలు చేస్తామని ఈ ప్రభుత్వమే జీఓలు మీద జీవోలు ఇచ్చి, అమలు చేయడంలేదు. ప్రాజెక్టులో ఒకే క్యాడర్ ఉద్యోగులకు రకరకాల వేతనాలు చెల్లిస్తూ, కొత్త విధానాలకు తెరలేపి, పాత వారికి జీతం పెంచకుండా, కొత్తగా నియమితమైన వారికి జీతం పెంచే సాంప్రదాయాన్ని మొదలు పెట్టారు.సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలని, హెచ్.ఆర్ పాలసీ అమలు చెయ్యాలనే వారి డిమాండ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు న్యాయమైనవిగా, అధికారంలోకి వచ్చాక అన్యాయమైనవిగా నేటి పాలకులకు కన్పిస్తున్నాయి.

మున్సిపల్ ఉద్యోగ, కార్మికులు గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు, తర్వాత కూడా మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందర్నీ" మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 నెలల్లో పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, పర్మినెంట్ సిబ్బందికి పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీలు ఇచ్చారు" కాని ఏ ఒక్కటి అమలు చేయలేదు. గత నాలుగున్నరేళ్లలో అనేక రూపాల్లో తమ సమస్యలను అధికారుల, మంత్రుల దృష్టికి ఈ కార్మికులు తెచ్చారు. మున్సిపల్ కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్‌లు జరిపి ఆమోదించిన వాటిని కూడా అమలు చేయలేదు. ఉదా: 2022 జూలైలో ఈ కార్మికులు చేసిన ఐదు రోజుల సమ్మె సందర్భంగా ఇంజినీరింగ్ కార్మికులకు జీఓ ఆర్‌టి నెం. 30 సవరించి వాటర్ సెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితర కేటగిరీలకు కార్మికశాఖ ప్రతిపాదించిన జీతాలు చెల్లించాలి. కాని అమలు చేయలేదు. ఈ సంవత్సరం జూన్ 27న ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆగస్టు 10న మంత్రులు చర్చలు జరిపి అంగీకరించిన హామీలు నేటికీ అమలు కాలేదు. పబ్లిక్ హెల్త్ పరిధిలోని చెత్త తరలించే వాహన డ్రైవర్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మలేరియా, పార్క్‌ల్లో పనిచేసే కార్మికులకు గత మూడేళ్లుగా హెల్త్ అలవెన్సు చెల్లించడం లేదు. మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికి దూరం చేశారు.

ప్రస్తుతం సమ్మె చేస్తున్న చిరుద్యోగులు, కార్మికులే కాదు ఉద్యోగ, ఉపాధ్యాయులు సైతం అదే బాట పట్టే పరిస్థితులు వచ్చాయి. ఇందుకు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. అధికారం వచ్చిన ఆరు వారాల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తాననే ముఖ్యమంత్రి హామీ ఇప్పటి వరకు అమలుకు నోచుకోకపోగా, ప్రతి నెల మొదటివారంలో వేతనాల కోసం, గతంలో ఉన్న సదుపాయాల రక్షణ కోసం ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి.

ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అన్ని సమ్మెలకు మద్ధతు ప్రకటిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నాయకులు సమ్మె శిబిరాలకు వెళ్ళి సంఘీభావం తెలపడమే కాకుండా మా ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ సమస్యలన్నీ తీరుస్తామని చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారు. కాని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదు? అని కార్మికులు అడుగుతున్న ప్రశ్నలకు వారి వద్ద సమాధానాలు లేవు. కారణం ఈ పార్టీల ఆర్థిక విధానాలన్నీ ఒక్కటే. కాకులను కొట్టి గద్దలకు వేసే విధానాలే నేటి కార్మిక వర్గం ఎదుర్కొంటున్న దురవస్థలన్నింటికీ మూలం. ఆ విధానాల్లో మార్పు రాకుండా కార్మికుల కష్టాలను తీరుస్తామని ఎవరు చెప్పిన అది వంచన, బూటకం అన్నది అనుభవ సత్యం. అందుకే శ్రమజీవులకు, ప్రజలకు మేలు చేయాలంటే వినాశకరమైన ఆ ఆర్థిక విధానాలు మారాలి. అందుకు పోరాటాలు, సమ్మెలు వంటి మార్గాలే శరణ్యం.

# సమయం ఏదైనా ... పోరాటమే మార్గం

ఇంకా తెలవారదేమి... ఈ చీకటి విడిపోదేమి... అని ఒక సినీగేయ రచయిత అంటాడు. చీకటి విడిపోయి వెలుతురు రావాలంటే ఖచ్చితంగా వెలుతురును రగిలించాల్సిందే. **వంట ఉడకాలంటే మంట పెట్టాల్సిందే. ఇనుము పనిముట్టుగా మారాలంటే సమ్మెట దెబ్బ పడాల్సిందే.** హక్కులు రావాలంటే పోరాటం చేయాల్సిందే.

**ఊరికే ఎవరూ రారు...**

ఊరికే ఎవరూ పోరాటంలోకి రారు. ఓపిక నశిస్తే, నిరంకుశత్వం పెరిగితే, ప్రజాస్వామ్య వాతావరణం లేకపోతే, చెప్పిన మాటకు చేతకు పొంతన లేకపోతే, ఎన్నిసార్లు వినతిపత్రాలు... ఎన్నిసార్లు పడిగాపులు, చూద్దాం.. చేద్దాం.. అంటూ కాలం వెళ్లదీస్తుంటే, కనీసం దర్శన భాగ్యం కూడా లేకుండా పోతే, ఒక్కసారి కూడా పట్టించు కోకుండా హీనంగా మాట్లాడుతూ ఉంటే, తను మాత్రం భద్రత ఉన్న ఉద్యోగం చేస్తూ మిగిలిన వారు అభద్రతతో ఉద్యోగాలు చేయాలని చెబుతూ ఉంటే, తను మాత్రమే పనిచేస్తున్నట్లు మిగతా వారందరూ పనిదొంగలని చిత్రీకరణ చేస్తే, ఎదురు తిరుగుతారు పోరాటం చేస్తారు. కడుపు మండితే పోరాటం కాక ఏం చేస్తారు? ఎల్లకాలం భయపడుతూనే ఉంటారా?

**నాడు ఒలకపోసి...**

**ఎన్.వెంకటేశ్వర్లు**
రాష్ట్ర అధ్యక్షులు
యుటియఫ్

నాడు ఒలకపోసి, నేడు గద్దినెక్కాక మర్చిపోతే ఏం చేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, సకాలంలో డిఏలు ఇస్తామని, మెరుగైన పిఆర్‌సి, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేస్తామని, ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటామని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కట్టిస్తామని అని వాగ్దానాలు చేసి, ఈరోజు పట్టించుకోకపోతే ఏం చేయాలి? సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా వినకపోతే ఏం చేయాలి. పర్మినెంట్ స్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైనటు వంటి వేతనాలు ఇస్తూ ఉంటే అడగవద్దా. ఒకరికి రోజుకు 500 రూపాయలు, మరొకరికి రోజుకి 384 రూపాయలు. ఇంకొకరికి 250. పెద్ద పెద్ద నాయకులకు కిలోమీటర్‌కు ఇచ్చే పెట్రోల్ ఖర్చు అంత కూడా లేదు కదా. ఎలా బ్రతకాలి ఒక కుటుంబం? అదే పట్టణ ప్రాంతాల్లో ఉండే వారైతే వేలాది రూపాయలు అద్దె చెల్లిస్తూ రోజు జీవనం ఎలా సాగించాలి? వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన ప్రభువులు పట్టించుకోకపోతే రోడ్డుమీదకి రాకుండా ఎలా పరిష్కారం అవుతాయో సెలవివ్వాలి.

**అంతా ప్రైవేట్‌పరం అయినప్పుడు...**

ప్రభుత్వం ప్రజలకు విద్య, వైద్యం తదితర సౌకర్యాలు బాధ్యత అందివ్వాలి. ఆర్థికంగా ఉన్నవారి నుండి పనులు వసూలు చేయాలి. వారు తీసుకున్న బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. డబ్బు ఉన్న వారి నుండి పన్నులను రాబట్టాలి. సరైన ఆదాయం లేని వారిపై పన్నుల మీద పన్నులు వేసి, బ్రతకటానికి భద్రత లేని ఉద్యోగుల మీద, సాధారణ ప్రజల మీద పన్నుల మీద పన్నులు వేసి, ఉన్న వారిపై కనికరం చూపుతూ లేని వారిపై దాష్టికం ప్రదర్శిస్తే అన్యాయం కదా.

విద్యుత్తు, రైలు, పార్కులు, రోడ్లు, వినోదం, స్కూల్స్, ఆరోగ్యం, బ్యాంకులు ఒక్కటేమిటి అన్నీ ప్రైవేటీకరణకు గురవుతున్నవే. ప్రభుత్వమే ప్రైవేటీకరణ వైపు బాటలు వేస్తూ ఉంటే, అభద్రత ఉన్ననాడే బాగా పనిచేస్తారు అనుకుంటే, ఇప్పటి దాకా సమిష్టిగా చేసిన ఉత్పత్తి ద్వారా వచ్చిన ప్రభుత్వ సంపద ప్రవేటువారికి కారు చౌకగా అప్పచెప్పేస్తుంటే ఏమి చేయాలి. ప్రైవేటు రంగంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి చదువుకున్న వారికి ఈ సమాజం మీద దయాదాక్షిణ్యాలు ఉంటాయా? డబ్బుతో చదువుకుంటే, ఆ డబ్బులు తరిగి సంపాదించటం ఎలాగా అన్న ఆలోచన తప్ప, సేవా కార్యక్రమాల వైపు మొగ్గు చూపుతారా. ప్రభుత్వరంగం ఉంటేనే ప్రజలందరి అభివృద్ధిగా ఉంటుంది లేకపోతే ప్రవేటు వ్యక్తుల అభివృద్ధిగా ఉంటుంది.

**పోరాటం ద్వారానే....**

ఇప్పుడు దాకా ఉద్యమాల పట్ల నిరుత్సాహ వాతావరణం. ఎంత పోరాడినా ఏం సాధించాం. పోరాటాలు అనవసరం అని నిరుత్సాహపడే వాళ్లను ఉత్సాహపరిచే పోరాటాలు ప్రస్తుతం నడుస్తూ ఉన్నాయి. **అంగన్వాడీల సమ్మె, సమగ్ర శిక్ష సిబ్బంది సమ్మె, మున్సిపల్ వర్కర్ల సమ్మె, ఉపాధ్యాయ రంగంలో బకాయిల కోసం దీక్షలతో రాష్ట్రం వేడెక్కింది.** నిరుత్సాహపూరిత దారి నుండి ఏమైనా సాధించగలమనే మనోధైర్యంవైపు నెడుతున్నది. కడుపు కాలుతున్నా వెనక్కి తగ్గని సమ్మెలు చేస్తున్న వారి దీక్ష ముందు ప్రభుత్వం దిగి రావాల్సిందే. **చేతి ఫోన్లతో ఉద్యమాలు కాదు బిగించిన చేతులతో పోరాటాలకు సిద్ధపడాలి.** ఇది ఎన్నికల సమయం కనుక పోరాటం చేస్తున్నారు అని పోరాటాన్ని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండా కూడా పోరాటాలు జరిగాయి, జరుగుతున్నాయి. ఈ పోరాటాల్ని మరింత పదునెక్కించే సమయం ఆసన్నమైంది. ఈ సమయంలో కూడా మీనమేషాలు లెక్కేసి నాకెందుకులే అని అనుకుంటే రేపు సమయం మించిపోయిన తర్వాత ఏమి సాధించలేని పరిస్థితి ఏర్పడవచ్చు. సమయం వచ్చినప్పుడు ఆ సమయానికి తగ్గట్టుగా స్పందించి ఒకరికి ఒకరు తోడై, భుజం భుజం కలిపి పోరాటాన్ని చేయటం ద్వారానే మన హక్కుల్ని, మన సమస్యలను పరిష్కరించు కోగలం. ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ ప్రజా సంఘాలు ఇచ్చే కార్యక్రమంలో కార్యాచరణలో పాల్గొని ఉద్యమాలను విజయవంతం చేద్దాం. ఈ సమయంలో జరిగే ప్రతి పోరాటానికి ప్రత్యక్షంగా సంఘీభావం తెలియజేద్దాం. సమస్యల పరిష్కారంకు అంతిమంగా పోరాటానిదే విజయం. ఇంకొక మాట! ఎప్పుడైనా పోరాటం చేస్తే అంతిమ విజయం ప్రజలదే. కనుక ఈ సమయంలో పోరాటానికి సిద్ధపడుదాం. ✧

# సామాజిక వైతాళికురాలు సావిత్రి భాయి పూలే

కె.విజయగౌరి
యుటియఫ్ రాష్ట్ర
కార్యవర్గ సభ్యురాలు

చదువు ఒక్కటే ఈ సమాజాన్ని మార్చగలదని నమ్మి, ఆచరించిన గొప్ప వ్యక్తి, ఆధునిక భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే. బాలికల విద్య ద్వారా సాంఘిక దురాచారాల చెరనుండి బయట పడవచ్చునని విశ్వసించిన కార్యాచరణ కారకురాలు.

కులవ్యవస్థ నిర్మూలనకు, పీడిత ప్రజానీకం పట్ల, సాంఘిక దురాచారాల పట్ల ఆమె పడే ఆందోళనను గుర్తించిన జ్యోతిరావు పూలే ఆమెకు చదువు చెప్పించి టీచరమ్మను చేసారు. చదువుతో పాటు మహిళల అస్థిత్వాన్ని నిలబెట్టడానికి మొత్తం తన శక్తి, సామర్థ్యాలను వినియోగించింది.

**టీచరమ్మ కాదు సామాజిక ఉద్యమకారిణి:** పరాయి పాలనలో ఉన్న దేశంలో సామ్రాజ్యవాదాన్ని తిప్పికొట్టడానికి పీడిత ప్రజలను సంఘటితపరచి, బానిస పీడన నుండి విముక్తికోసం, స్త్రీలకు మానవ హక్కులు ఉండాలని గళం విప్పిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే. ఆ రోజుల్లో వున్న కుల, వర్ణ వ్యవస్థ కారణంగా బాలికలు చదువు కునే అవకాశం లేదు. దీనికి విద్యావ్యాప్తి చేయడమే సరైన మార్గమని భావించింది. దేశంలోనే తొలిసారి బాలికల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసింది. ఎన్ని ఆటంకాలు ఏర్పడినా పట్టు వీడక ఆమె సాగించిన విద్యా ఉద్యమానికి అనతికాలంలోనే సహకారం, గుర్తింపు లభించాయి. ఈ ప్రయత్నాలన్నీ సమాజ చైతన్యానికి దారితీశాయి, దురాచారాలపై అవగాహన కలిగించాయి. వర్ణ వ్యవస్థతో ఏర్పడే నష్టం ఏమిటో ప్రచారం జరిగింది.


సావిత్రిబాయిపూలే

**తొలి మహిళా టీచర్ :** ఆనాటి విద్యావ్యవస్థ పట్ల, విద్య సమాజానికి దారి చూపే తీరుపట్ల పూలేకి ఎంతో స్పష్టత ఉంది. అందుకే 1881లో లార్డ్ రిప్పన్, హంటర్ అధ్యక్షతన విద్య కమిషన్ ను నియమించేటప్పుడు మాతృభాషలో విద్య ఉండాలని శూద్ర, అతి శూద్ర కులాల వారికి పాఠశాలలు పెట్టాలని, పేదరికం వలన దిగువ కులాల పిల్లలకు 12 సంవత్సరాల వయసు వరకు ఉపకార వేతనం మంజూరు చేయాలని, మహర్, మాంగ్ (గిరిజన తెగ)లకు ప్రత్యేక పాఠశాలలు పెట్టాలని సావిత్రీబాయిపూలే ప్రతిపాదించింది. ఆనాటి ప్రజల స్థితిగతులు, అవిద్య, సతీసహగమనం, బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాలను అరికట్టాలంటే అందరికీ విద్య అందుబాటులోకి రావాలని, స్త్రీ చైతన్యం పెరగాలని నమ్మింది. దానికోసమే దేశంలో మొట్ట మొదటిగా బాలికల కోసం పాఠశాల ఏర్పాటు చేసి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన తొలి మహిళా టీచర్ సావిత్రిభాయి పూలే.

**దురాచారాలను ఎదురొడ్డిన సంఘ సంస్కర్త:** నాటి సమాజంలో ఆడవారి పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన పూలే ఆ పరిస్థితుల నుండి బయట పడటానికి చదువుతో పాటు, సామాజిక సంస్కరణలు కూడా అత్యంత కీలకమని గుర్తించి సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించింది. సత్యశోధన (శాస్త్రీయత) అవసరం గుర్తించిన ఆమె అవమానాలు, దురాచారాలు, కట్టుబాట్ల నుండి స్త్రీ విముక్తి కోసం గ్రామాలలో కళారూపాల ద్వారా చైతన్య పరిచింది. సమాజానికి నూతన ఉతేజాన్నిచ్చింది.

**పట్టుదలకు మారుపేరు:** ఆనాడు కొందరికే చదువు పరిమితం చేయడం, భూస్వామ్య వ్యవస్థ, మనుధర్మశాస్త్రం వంటివి బాల్య వివాహాలనే సామాజిక రుగ్మతలకు దారితీసాయి. జాతీయోద్యమంలో బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడుతూనే అనేక సామాజిక రుగ్మతలపై ఉద్యమించడం వలన బాల్య వివాహాల నిషేధం చట్టాన్ని 1872లో చేశారు. అక్షరాస్యత లేమి, లింగవివక్షత ప్రధాన సమస్యలుగా గల సమాజంలో మార్పుకు విద్య దోహదపడుతుందని పట్టుదలగా పాఠశాలలు ఏర్పాటు చేసింది.

నాటి సమాజంలో ఉద్యమాలు సజీవంగా, విజయం సాధించాలంటే పట్టుదల, విశ్వాసం సడలకూడదని చెప్పేది. ఈ క్రమంలోనే అనేక భౌతికదాడులను కూడా ఎదుర్కొంది, అగ్రవర్ణాలకు ఎదురెళితే చనిపోతావని బెదిరించినా నమ్మిన విధిని నిర్వహిస్తున్నానని ధైర్యంగా చెప్పేది. జాతీయ సమైక్యత కోసం పరితపించింది. మూఢవిశ్వాసాలను రూపుమాపడానికి కళారూపాలను రూపొందించింది. ప్రశ్నించే తత్వాన్ని నేర్పింది. వితంతువులకు శిరోముండనం చేయకుండా క్షురకులందరినీ ఐక్యపరచింది. శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేయించింది. సత్యశోధక సమాజపు మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసింది. భర్త ఆశయాలతో గళం కలిపి స్వతంత్ర వ్యక్తిత్వంతో, అత్యంత ధైర్యశాలిగా ఆయన అడుగుజాడల్లో నడిచి దాంపత్య జీవితమంటే ఇదేననే సందేశాన్ని భారత మహిళలకు అందచేసింది.

ఇంత గొప్ప చరిత్ర గలిగిన పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంలో కూడా కేంద్రప్రభుత్వం జాప్యం చేస్తున్నది. పూలే ఏర్పాటు చేసిన తొలి పాఠశాలలు దేశ చరిత్రలో ఒక మైలు రాయి. అటువంటి పాఠశాలలు శిధిలావస్థ స్థితిలో ఉన్నాయి, కొన్నింటిని తాజాగా తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నా కేంద్రప్రభుత్వం గాని అక్కడి మహారాష్ట్ర ప్రభుత్వం గాని ఏమాత్రం స్పందించడంలేదు. ఆమె ఆదర్శనీయత నేటి విద్యారంగానికి ఎంతో అవసరం. నేటి తరానికి ఆ మహనీయురాలి చరిత్ర విస్తృతంగా తెలియాలి. సమాజ పరిస్థితులపై అధ్యయనంతోనే చైతన్యం వస్తుందని నిరూపించింది. అందుకే – **"మహిళా టీచర్లు సామాజిక ఉద్యమ కారిణులు కావాలి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి" ఇదీ మన తక్షణ కర్తవ్యం.** ¤

# The Mirage of "Women led" Development

**Brinda Karat**

THE G-20 Delhi Summit adopted an omnibus declaration which included a section on "Gender Equality and Empowering all Women and Girls". Through 17 clauses which reiterate the importance of women's "leadership and equal participation" in decision-making processes, the declaration resolved to set up a "working group on women's empowerment." Given the global reality of continuing discrimination against women and girl children, such a working group to focus specifically on steps to address such existing discriminations can only be welcome. One does though have a kind of déjà vu feeling since recommendations of such "working groups" formed in the past, by and large, remain unimplemented. For example, the Sustainable Development Goals to which all the G-20 countries are signatories have specific targets to address gender gaps. However as the declaration itself admits "At the midway point to 2030, the global progress on SDGs is off-track with only 12 per cent of the targets on track."

The gender equality section starts with the words "We encourage women-led development and remain committed to enhancing women's full, equal, effective, and meaningful participation as decision makers for addressing global challenges inclusively and in contributing as active participants in all spheres of society, across all sectors and at all levels of the economy, which is not only crucial for achieving gender equality, but also for contributing to global GDP growth." The phrase "women-led development" in the declaration is striking and is the contribution of the government of India which of late has been using the phrase quite often. But there is nothing in the 17 clauses which throws any light on what this phrase actually means. The 17 clauses reiterate what is well known and documented, namely the various areas including climate change, food security, education, women's employment, health, nutrition and so on where steps are to be taken to address existing inequalities.

This is not an issue of semantics. When phrases like "women-led development" are used, leaders are accountable to describe what are the parameters of such a development process, which are different from other "non women-led development models. The truth is that the development models adopted by countries describing themselves as 'democracies", mainly western developed countries, have led to obscene inequalities across the globe, between countries, between the rich and the poor within countries, and between men and women. The core of this model remains the discredited "trickle down theory" in which big business continues to enjoy State subsidies through tax concessions, bank loan write offs, subsidies in land availability, cross country concessions for the free movement of finance capital on the premise that it will lead to more investment, creation of employment and so on. The "no governance is good governance" model, has removed government regulation, dismantled and sold off public assets, privatised strategic industries. All this, as we know, has been done in the name of "reform." The G-20 declaration reiterates this commitment. It says "(We agree to) Pursue reforms... We recognise the critical role of private enterprise in accelerating growth and driving sustainable economic transformations." If the macro model of development remains the same, where then does women-led development fit in?

On March 7, 2023, the Press Information Bureau of the government of India put out a bulletin with a list of government schemes meant to benefit women under the headline "From Women's development to Women led development." Just as "reform" is the cover for aggressive profit maximising models of capitalism, so also the phrase "women led development" listing government schemes, conceals the reality of a trend of decreasing government investment in projects and schemes meant for women's development. The gender budget was started in 2005-2006 as a result of women's struggles for budgeting accountability in the share of national resources allocated to address multiple layers of gender discrimination. What was meant to be a tool to identify and plug the gaps through prioritised investment, has been reduced to nothing but an accounting exercise. It has two parts –the first part A which includes schemes which are 100 per cent for women and part B which include all government

schemes where at least one third of the expenditure is supposedly for women. Women led development should mean a substantial increase in the total amount of the gender budget. It should also reflect in a much bigger component in the expenditure in part A rather than Part B. However on both counts, the opposite trend dominates. Firstly, the total gender budget for 2023-2024, was reduced from 5.2 per cent of the total expenditure the previous year to 5 per cent. On an average, there has been no substantial increase in the gender budget since its inception, which has remained between 4 to 6 per cent. What is of greater concern is that, in 2023-24, the very year that the phrase of women led development was coined, the expenditure in Part A, was at its lowest at just around 39 per cent of the total, while part B which includes expenditure on all manner of projects made up 61 per cent of expenditures of the gender budget. In other words, wholly women specific schemes are just about 40 per cent of an already inadequate budgetary allocation.

A critical area recognised as being a prerequisite for women's development is her economic independence. India's record has been going from bad to worse in the field of women's waged employment that is considered to be the most secure. The share of women in regular waged work fell, according to an analysis of the Periodic Labour Force Survey (NSO) from 21.9 per cent in 2018-2019 to just 15.9 per cent in the post pandemic period in 2022-2023, highlighting the disproportionate effect in loss of employment for women. There is no change in the reality that over 90 per cent of women are in the unorganised sector with no job or income security. The central government itself has proved to be the worst employer. The largest number of women are employed in flagship schemes of the central government. Almost one crore women work in anganwadis, and as ASHA workers, as mid day meal scheme workers, as facilitators and so on. However despite onerous work tasks critical to these service oriented schemes, these women are the most exploited, paid 'allowances" which are below even minimum wages, and not recognised as government employees. According to the PLFS survey, the share of women engaged in agriculture has increased sharply to 64.3 per cent in 2022-23 from 55.3 per cent in 2018-19. This includes and is mainly unpaid work on family farms. The budgetary allocations for paid work mandated by law in rural work projects through MNREGA have been drastically cut down by the central government. This has a most negative impact on women who constitute between 50 to 80 per cent of workers in several states. So here is a novel model of "women led development" which cuts resources for women and follows policies which lead to an increased burden of unpaid work for the female work force.

The reality is that women, particularly women from historically oppressed and exploited communities of dalits and adivasis, are bearing the brunt of the economic policies of the present central regime of handing over the country's national resources to the richest one per cent who now control over 40 per cent of the country's wealth. This is corporate led development, certainly not women led.

## కా॥ చెన్నకేశవరెడ్డి మృతి



యుటియఫ్ సీనియర్ నాయకులు కా॥చెన్నకేశవరెడ్డి డిసెంబర్ 17వ తేదీన హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. యుటియఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షునిగా, ప్రధానకార్యదర్శిగా పనిచేయడంతోబాటు రజతోత్సవాల వరకు రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేసారు. యుటియఫ్ రజతోత్సవాల తర్వాత జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా సుదీర్ఘకాలం పనిచేసారు. కర్నూలు జిల్లాలో యుటియఫ్ బలపడడానికి విశేషంగా కృషి చేసారు. యుటియఫ్‌తోబాటు జనవిజ్ఞాన వేదిక, ప్రజా సంఘాలకు అండదండగా నిలిచారు. ఇటీవల జరిగిన స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు సందర్భంగా రాష్ట్ర సంఘం కా॥ కేశవ రెడ్డిని ఘనంగా సత్కరించింది.

కా॥ చెన్నకేశవ రెడ్డి గారి పార్థివ దేహంకు కర్నూలు జిల్లాకు రాగానే రాష్ట్ర కమిటీ తరఫున రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రవికుమార్, నవీన్‌పాటి యుటియఫ్ జెండా కప్పి నివాళు లర్పించారు. చెన్నకేశవ రెడ్డిగారి అంతిమయాత్రకు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్.ప్రసాద్ హాజరై నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కా॥ చెన్నకేశవరెడ్డిగారి సంస్మరణ సభ జనవరి 7వ తేదీన కర్నూలు, నంద్యాల జిల్లా శాఖలు ఘనంగా నిర్వహించి నివాళులర్పించాయి.

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న** : స్పెషల్ క్యాజువల్ సెలవు అర రోజు ఇవ్వటం కుదర దని, పూర్తి రోజు పెట్టుకోవాలని అంటున్నారు. వాస్తవమేనా?

**– ఎస్.ఎస్.నాయుడు,** తిరుపతి

**జవాబు** : ఉపాధ్యాయులకు ఇచ్చే 7 రోజులు స్పెషల్ క్యాజువల్ సెలవు అర రోజుకూడా పెట్టుకోవచ్చు. అభ్యంతరం సరియైనదికాదు. దీనిపై ఆర్‌సి నం.1115–జి2/66 డిపిఐ; తేదీ.02.03.1966 ద్వారా వివరణ ఇవ్వడం జరిగింది.

**ప్రశ్న** : మా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు 3 నెలలు సెలవు పెట్టారు. జనవరి 2న విధులలో చేరారు. డిసెంబర్ 31 ఆదివారం, జనవరి 1 ఐచ్ఛిక సెలవుకు అనుమతిస్తారా? ఐచ్ఛిక సెలవుకు పర్మిషన్ ఇవ్వరం టున్నారు. వాస్తవమేనా?

**– హెచ్.శ్రీకాంత్,** నెల్లూరు

**జవాబు** : వాస్తవం కాదు. సర్క్యులర్ మెమో నం.86595/ 1210/ఎఫ్ఆర్.1/7 ఆర్థిక; తేదీ.29.05.1961 ప్రకారం ఐచ్ఛిక సెలవును కూడా సఫిక్స్ లేదా ప్రిఫిక్స్‌గా అనుమతించవచ్చు. కావున మీరు తెలిపిన ఉపాధ్యాయునికి డిసెంబర్ 31 ఆదివారం, జనవరి 1 రెండు రోజులు సఫిక్స్‌గా అనుమతి ఇవ్వవచ్చు.

**ప్రశ్న** : మా స్నేహితుడు తమ్ముడు ఉద్యోగం చేస్తూ మరణిం చారు. మా స్నేహితుడు కాని వారి కుటుంబ సభ్యులు కాని ఎవరూ సంపాదనపరులు లేరు. మా స్నేహి తుడు మరియు మరణించిన వారి తమ్ముడు ఇరువురు అవివాహితులే. మా స్నేహితునికి ఉద్యోగం వచ్చే అవకాశం ఉందా?

**– కె.వెంకటేశ్వర్లు,** విజయవాడ

**జవాబు** : జిఓ ఎంఎస్ నం.18 జిఏడి; తేదీ.06.02.2023 ప్రకారం ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉంది.

**ప్రశ్న** : ఒకే నెలలో రెండు ఆప్షనల్ సెలవులు ఇచ్చుకోవచ్చా? ఒకే నెలలో ఇవ్వకూడదు అంటున్నారు.

**– బి.నిర్మలకుమార్,** కడప

**జవాబు** : అలాంటి ఉత్తర్వులు ఏవిలేవు. ఒక క్యాలెండర్ సంవ త్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన వాటిలో ఏవైనా 5 రోజులు ఉన్నతాధికారుల అనుమతితో ఇచ్చు కోవచ్చు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు సెకండరీ గ్రేడ్ టీచర్‌గా 18 సం॥ల ఇంక్రిమెంట్ తీసుకున్న తర్వాత పదోన్నతి వచ్చింది. పదోన్నతి పోస్టులో 12 సం॥ల సర్వీసు నిండినది. డిపార్ట్‌మెంట్ పరీక్షలు, డిగ్రీ, బిఇడి అర్హతలు కలిగి ఉన్నారు. వారు 12 సం॥ల స్కేలు కోసం దరఖాస్తు చేయగా ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ మూడుసార్లు మాత్రమే వర్తిస్తుందని అభ్యంతరం తెలియజేస్తున్నారు. వాస్తవమేనా?

**– బి.ఆదినారాయణ,** శ్రీకాకులం

**జవాబు** : సరియైనది కాదు. లె.సంఖ్య 14531/140/పిసి–2/ 2008–2 ఆర్థిక; తేదీ.18.04.2009 ప్రకారం ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు గరిష్ఠ పరిమితి లేదు అని వివరణ ఇవ్వటం జరిగింది. కావున వారికి 12 సం॥ల స్కేలు వర్తిస్తుంది.

**ప్రశ్న** : ఇన్–కం–టాక్స్‌లో ఈ సంవత్సరం వచ్చిన మార్పుల ను తెలియజేగలరు.

**– సిహెచ్.ఆదినారాయణ,** బాపట్ల

**జవాబు** :
1. New Tax Regimeలో 7 లక్షలలోపు ఆదాయం కలవారికి సెక్షన్ 87ఏ రిబేటు వర్తిస్తుంది.
2. New Tax Regime ఎంచుకొనేవారికి స్టాండర్డ్ డిడక్షన్ 50వేలు మినహాయింపు వర్తిస్తుంది.
3. New Tax Regimeలో 3 లక్షల వరకు పన్నులేదు. (గతంలో 2 లక్షలుగా ఉండేది)
4. New Tax Regimeలో 7,27,700/–లకు వరకు గరిష్టంగా 25వేల వరకు Marginal Relief పన్ను మినహాయింపు వర్తిస్తుంది.

**గమనిక** : డిసెంబర్ 2023 ఐక్యఉపాధ్యాయ సంచికలో ఉద్యోగులు– ఆదాయపు పన్ను 2023–24 శీర్షికలో ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన మార్పులు గురించి ప్రచురిం చాము. పరిశీలించగలరు.

## ఐక్యఉపాధ్యాయ

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై కలక్టరేట్ల వద్ద ధర్నాలు

**పార్వతీపురం**

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిసెంబర్ 17న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నానుద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఖాతాలను తెరవాలని, ఖాళీ పోస్టులకు తక్షణమే ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, అన్ని పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఎస్.మురళి మున్సిపల్ ఉపా ధ్యాయులకు సాధారణ బదిలీలు చేపట్టాలని, మెడికల్ బిల్లులు కొత్త డిడిఒ ద్వారా పంపించడానికి అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కె.భాస్కరరావు, కె.మురళి, ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం**

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన డిసెంబర్ 15న సాయంత్రం కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెవిఅర్‌కె ఈశ్వరరావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, బకాయిలు చెల్లించాలని, మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఈనెల 22న జిల్లా స్థాయి సదస్సు, డిసెంబర్ 30న విజయవాడ లో ధర్నా చేపడతామని తెలియజేశారు. ధర్నాలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పొట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయ గౌరి, రాష్ట్ర కౌన్సిలర్ డి. రాము, కె.శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి సిహెచ్ భాస్కర్ రావు మాట్లాడారు. జిల్లా కార్యదర్శులు కె. ప్రసాద రావు, పి. త్రినాథ్, సిహెచ్ తిరుపతి నాయుడు, జి.రాజారావు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.శంకరరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద డిసెంబర్ 15న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సాయంత్రం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మున్సిపల్ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సర్వీస్ రూల్స్, బదిలీలు, పిఎస్ అకౌంటులు, డిప్యూటీ డీఈవో పోస్టులు, అర్బన్ ఎంఈఓ పోస్టుల భర్తీ, దీర్ఘకాలికంగా సస్పెన్స్ అకౌంటులో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల ఎరియర్ సొమ్ము విడుదల తదితర అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి. శ్రీలక్ష్మి మున్సిపల్ ఉపాధ్యాయులు సతీష్, రాజునాయుడు, భాషా, వేణు గోపాల్, రామ కష్ట, సత్యనారాయణ, అప్పారావు, కిశోర్, యుటిఎఫ్ నాయకులు చిట్టియ్య, శుభాషిని, మామిడి బాబూరావు, జిఎస్ ప్రకాష్, మారిశెట్టి వెంకటఅప్పారావు, దేముడు నాయుడు, సలీం, సూర్యలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు**

గుంటూరు జిల్లా : మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల సాధనకై రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు డిసెంబర్ 15 సాయంత్రం గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమ నేత కామ్రేడ్ షేక్ సాబ్జి గారి హఠాన్మరణానికి నివాళులర్పించడం జరిగింది. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసు రూల్సు సమస్య పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, పిఎఫ్, మెడికల్ బిల్లుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. కళాధర్, బి. ఆదిలక్ష్మి, జిల్లా ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.నాగ కుసుమ కుమారి మున్సిపల్ ఉపాధ్యాయులు మొత్తం 80 మంది ఈ కార్యక్రమానికి హాజరవడం జరిగింది.

**కడప**

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదని వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా డిమాండ్ చేసారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.విజయకుమార్, పి.మహేష్ బాబులు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలను నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు చేపట్టకపోవడం తగదన్నారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు లేక మున్సిపల్ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల మున్సిపల్ విద్యారంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదన్నారు. విద్యాశాఖ పర్యవేక్షణలోకి వచ్చిన తర్వాత కూడా బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించలేదన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ జిల్లా కార్యదర్శి

ఏజాస్ అహ్మద్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, నాయకులు బి.చంద్రశేఖర్, గోపీనాథ్, జి.వెంకటసుబ్బయ్య, అనిల్, వెంకట రమణ, కరిముల్లా నాగరాజు, శివశంకర్, మాలేబాబు, ఎ.డి. దేవదత్తం, కిరణ్ కుమార్, ప్రకాష్ పాల్గొన్నారు.

**కర్నూలు**

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్రం ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 15న జిల్లా కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. జిల్లా అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో కె. సురేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్ లు చేపట్టాలన్నారు.. ఉపాధ్యాయులకు పిఎఫ్ కాతాలు ఓపెన్ చేయించాలన్నారు. 398 టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం అలసత్వం వహించడం తగదన్నారు. వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యెహోషువ. రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు. జిల్లా కార్యదర్శు లు ఇబ్రహీం తిమ్మన్న, జిల్లా నాయకులు. బాలాజీ, ప్రకాష్ రావ్, హనుమంతు, వెంకటేష్, మోహన్, కాంతారావు పాల్గొన్నారు.

**అనంతపురం**

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప డిమాండ్ చేశారు. డిసెంబర్ 15న యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ శ్రీదర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులను పాఠశాల విద్యా పర్యక్షేణలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 84 జిఓను జారీ చేసిందన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవు తాయని భావించామన్నారు. అయితే మున్సిపల్ ఉపాధ్యాయుల డిడిఓ పవర్స్‌తో పాటు కొన్ని సమస్యలు పరిష్కారయ్యాయని తెలిపారు. అయితే ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. బదిలీలు, ప్రమోషన్‌లు తక్షణమే నిర్వహించాల న్నారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో అన్ని పోస్టు లు అప్‌గ్రేడ్ చేయాలన్నారు. మున్సిపల్ టీచర్లకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. పాఠశాలల అన్నింటికి బోధనేతర సిబ్బందిని నియమించాల న్నారు. భవనాల అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించాల న్నారు. అన్ని రకాల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, కోశాధికారి రాఘవేంద్ర, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు నాగేంద్ర, రాప్తాడు మండల అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యఉపాధ్యాయ

– **వై.నాగమణి**, కాకుమాను

ఇదే ఇదే మన పత్రిక ఐక్యఉపాధ్యాయ
ప్రతి మాసం చదవవోయి ఓ ఉపాధ్యాయ
అజ్ఞానాంధకారం తొలగించి ముందుకుదారి తీయ
సమస్యల పరిష్కారంలో పెద్ద తలకాయ
ఆపదలో నిన్ను వీడని నీ ఛాయ॥
యుటియఫ్‌ను విశాలాంధ్రయుతము చేయ
ఎందరో మహానుభావులు తలో చేయి వేయ
ఉవ్వెత్తున లేచింది ఉద్యమాల పాయ
ముందు తరాలకు ఇది గీటురాయ
అందుకే యుటియఫ్‌కు ఇది గుండెకాయ॥
విజ్ఞానంను విశ్వమంత నింపేయ
అవినీతి రాజకీయాల తలవాయ
రాసింది అలుపెరుగని పోరాటాల సహాయ
కుళ్ళు కుతంత్రాలను పాతాళంలో మూయ॥
అసమానతలు తీసి ఆపన్నుల జీవితాన ఉదయ
సమాచారం అందించడంలో ముందుంటుంది ఈ మీడియా
స్వార్థం అక్రమం రూపుమాప చేస్తుంది గొప్ప మాయ
కులమత రహిత వర్గాలకు ఇది పెద్ద సుప్రియ
అందరి మనస్సులలో కలకాలం నిలిచింది ఐక్యఉపాధ్యాయ॥

# బడికి వెళ్ళు బాలలు

– **గద్వాల సోమన్న**, ఎన్.టి.ఆర్. జిల్లా

బడికి వెళ్ళు బాలలు
చదువులమ్మ పుత్రులు
అక్షరాల మిత్రులు
అవనిలోన ప్రమిదలు
జ్ఞానానికి వారసులు
పాఠశాల పాలకులు
భారతీయ సైనికులు
భారతి నగుమోములు
బడి కొలనులో కలువలు
గుడి దివ్వెల వెలుగులు
పుస్తకాల ప్రేమికులు
గురుదేవుల శిష్యులు
వారుంటేనే కళకళ
పాఠశాలలు తళతళ
వారు లేక బడులన్ని
పోవునోయి వెలవెల
చిన్నారుల సంపదలు
అమూల్యమైన చదువులు
నేర్చుకొను అక్షరాలు
బాగు చేయు జీవితాలు

# ఆర్థిక సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో వుంచిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని యుటియఫ్ రాష్ట్ర వ్యాప్త పోరుబాట కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డిసెంబర్ 19,20,21 తేదీలలో జిల్లా శాఖలు మంత్రులు, స్థానిక శాసనమండలి సభ్యులు, జిల్లా ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు అందించారు.

శ్రీకాకుళంలో యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు వినతి పత్రం అందించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్. కిషోర్‌కుమార్, కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చిన్నబ్బాయి, జిల్లా కార్యదర్శి జి.ఎస్.ప్రకాష్ తదితరులు వినతి పత్రం ఇచ్చారు.

రంపచోడవరంలో శాసన సభ్యులు ధనలక్ష్మి, శాసనమండలి సభ్యులు అనంత ఉదయభాస్కర్‌కు యుటియఫ్ అల్లూరి సీతారామ రాజు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు, జిల్లా కార్యదర్శి జి.విశ్వనాధ్ తదితరులు వినతి పత్రం ఇచ్చారు.

దెందులూరు ఎమ్మెల్సీ అబ్బాయి చౌదరికి యుటియఫ్ ఏలూరు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ముస్తఫా ఆలీ, ఆర్.రవికుమార్, కోశాధికారి రంగమోహన్, దెందులూరు మండల నాయకత్వం కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఏలూరు శాసన సభ్యులు ఆళ్ళకాళి కృష్ణ శ్రీనివాస్‌కు యుటియఫ్ ఏలూరు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముస్తఫా అలీ, ఆర్.రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, బాధ్యులు రంగమోహన్, శివశంకరరావు, మోహనరావు, పి.వి.నరసింహారావు, ఏలూరు నగర శాఖల బాధ్యులు కలిసి వినతి పత్రం ఇచ్చారు.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు, యుటియఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.సుందరయ్య, జిల్లా, మండల నాయకులు బి.రెడ్‌స్టార్, కె.జె.ఆర్మ్‌స్ట్రాంగ్, పి.కృష్ణారావు, ఫరూక్ తదితరులు కలసి వినతి పత్రం అందించారు.

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావుకు చెరుకు పల్లిలో బాపట్ల యుటియఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వినయ కుమార్, ఎ.శ్రీనివాసరావు, జిల్లా నాయకత్వం పాల్గొన్నారు. బాపట్ల జిల్లా స్థానిక ఎమ్మెల్యేలు బలరామకృష్ణమూర్తి, ఏలూరు సాంబశివ రావు, గొట్టిపాటి రవికుమార్‌లకు యుటియఫ్ జిల్లా నాయకత్వం స్థానిక మండల శాఖ బాధ్యులతో కలిసి వినతి పత్రాలు అందించారు.

ప్రకాశం జిల్లాలో కందుకూరు ఎమ్మెల్యేకు జిల్లా యుటియఫ్ నాయకత్వం వినతిపత్రం ఇచ్చింది.

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో కోవూరు ఎమ్మెల్యే ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డికి నెల్లూరు యుటియఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.వి.శేషులు, జి.వి.చలపతిశర్మ, కె.వి.శ్రావణ్ కుమార్, గోపాలకృష్ణమూర్తి తదితరులు వినతి పత్రం ఇచ్చారు.

చిత్తూరు ఎమ్మెల్యే ఎ.శ్రీనివాసులుకు యుటియఫ్ చిత్తూరు జిల్లా శాఖ నాయకత్వం జి.వి.రమణ, రెహనబేగం, రెడ్డప్పనాయుడు, సర్దార్, జ్యోతి, ప్రేసికళ తదితరులు వినతి పత్రం ఇచ్చారు.

నంద్యాల యుటియఫ్ కమిటీ ఆధ్వర్యంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి జిల్లా సహాధ్యక్షులు సత్యప్రకాష్, ఎన్.ప్రతాప్ తదితరులు వినతి పత్రం ఇచ్చారు.

కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రవికుమార్, నవీన్, హేమంత్‌కుమార్, యోహోషువా, తిమ్మన్న, ఇబ్రహీం, దుర్గా ప్రసాద్ తదితరులు వినతిపత్రం అందించారు.

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డికి రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోవింద రాజులు, లింగమయ్య, నాయకులు రమణయ్య, సరళ, దేవేంద్రమ్మ తదితరులు వినతిపత్రం ఇచ్చారు.

కర్నూలు జిల్లాలో శాసన సభ్యులు జె.సుధాకర్‌కు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్. ప్రసాద్, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రవికుమార్, నవీన్, నాయకులు హేమంత్‌కుమార్, యోహోషువా, తిమ్మన్న, ఇబ్రహీం, దుర్గా ప్రసాద్ తదితరులు కలిపి వినతిపత్రం ఇచ్చారు.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కలిగిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వాని స్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి.

అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి వుండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి. – సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

మెయిల్ : ikyopadhyaya1975@gmail.com

# సదస్సులు - సమావేశాలు

**శ్రీకాకుళం**

ఉపాధ్యాయులు, ఉద్యోగుల ఆర్థిక సంబంధ బకాయిలు విడుదల చేయాలని, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ పలురూపాల్లో ఆందోళనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు ఎల్.బాబూ రావు అధ్యక్షతన డిసెంబర్ 26న నిర్వహించారు. ఈ ప్రతి నెలా ఒకటో తేదీన జీతం, మెరుగైన పిఆర్‌సి, సకాలంలో డిఎలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారని ఉద్యోగులు, ఉపాధ్యా యులపై భిన్నమైన వైఖరిని అవలంభిస్తూ ఆర్థిక ప్రయోజనాల ను దెబ్బతీశారని అన్నారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ ఆందోళనబాట పడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 27న తాలూకా కేంద్రాల్లో ఆరు గంటల ధర్నా, జనవరి మూడో తేదీన జిల్లా కేంద్రంలో 12 గంటల ధర్నా, 9, 10వ తేదీల్లో విజయవాడలో 36 గంటల ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. వీటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, నాయకులు కె.వైకుంఠరావు, ఎం. దాలయ్య, బి.ధనలక్ష్మి, ఎం.వాగ్దేవి, పి.అప్పారావు, వై.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కేంద్రంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ తల పెట్టిన దశల వారీ పోరాటంలో భాగంగా డిసెంబర్ 21న ఆర్.బి.ఎం యుపి స్కూల్లో జివిఎంసి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సదస్సు నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో అంబేద్కర్ మాట్లాడుతూ యుటిఎఫ్ కార్యాచరణకు ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 20న జెడి సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యా శాఖ చర్చలకు ఆహ్వానించారని, అయితే సమస్యల పరిష్కారానికి నోచుకోలేదనానరు.

కావున 30వ తేదీన రాష్ట్ర కేంద్రంలో జరగనున్న ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మున్సిపల్ ఉపాధ్యాయులు తరలిరావా లన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కె. రాంబాబు, జిల్లా కార్యదర్శు లు రియాజ్, జగన్, సీనియర్ నాయకులు జనార్ధన్, శోభ, సుబ్బలక్ష్మి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

పెండింగ్ లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ నెల 30 నుంచి విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్య క్షుడు నక్కా వెంకటేశ్వర్లు హెచ్చరించారు. డిసెంబర్ 14న గవర్నర్ పేటలోని స్థానిక యుటిఎఫ్ హాలులో ఎన్టీఆర్ జిల్లా మున్సిపల్ ఉపాధ్యాయుల జిల్లా సదస్సు నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడు తూ మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ పీఎఫ్ ఖాతాలు, బదిలీలు, మున్సిపల్ ఉపాధ్యాయులకు పెండింగ్ బకా లు ఇవ్వాలని కోరారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ మాట్లాడుతూ.. పెండింగ్ సర్వీస్ రూల్స్ నోషనల్ ఇంక్రిమెంట్ బకాయిలు, ఎస్జీటీ పోస్టుల అప్‌డేషన్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఒకే స్కూలులో 20 ఏళ్ల పాటు బదిలీలు లేక పని చేస్తుండడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ.. పీఎఫ్ ఖాతాలు తెరిచి, పీఎఫ్ ప్రీమియం చెల్లించేం దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విజయవాడ నగరపాలక సంస్థ ఉపాధ్యాయులకు 2010లో తీసుకున్న నోషనల్ ఇంక్రిమెంట్ల బకాయిలు నేటికీ ఇవ్వలేని దుస్థితి ఉంద న్నారు. వారికి వెంటనే నోషనల్ ఇంక్రిమెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎస్ రాష్ట్ర సబ్ కమిటీ సభ్యుడు తిరుపతి స్వామి, యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. కృష్ణయ్య, ఎ. అనంత కుమార్, డి. హరిప్రసాద్, బి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**కడప**

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదని యుటిఎఫ్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబులు అన్నారు. ప్రొద్దుటూరులోని స్థానిక నడింపల్లె మునిసిపల్ ఉర్దూ పాఠశాలలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలను నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు చేపట్టకపోవడం తగదన్నారు. బదిలీలు పదోన్నతులు లేక మున్సిపల్ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మునిసిపల్ ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నదని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల మున్సిపల్ విద్యారంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న దన్నారు. యుటియఫ్ చేపట్టే పోరాటాల్లో ఉపాధ్యాయులకు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.వి.రవీంద్రుడు, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, ఎం.గంగన్న, గౌరవాధ్యక్షుడు కె.కొండయ్య, జిల్లా కౌన్సిలర్ ఎం.నాగరాజు, ఎంటిఎఫ్ రాష్ట్ర నాయకులు రఫీ ఉద్దీన్, ప్రధానోపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, యుటిఎఫ్ మండల నాయకులు మోహన్ కుమార్, పార్వతి, లక్ష్మీదేవి, అరుణ, అసిఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సి, డిఏ, పిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరండర్ లీవులు తదితర

# ఆర్థిక బకాయిల సాధనకై పోరుబాట

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉంచిన పిఆర్‌సి, డిఏలు, పిఎఫ్, ఏపిజిఎల్ఐ తదితర ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రతినెలా 1వ తేదీన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ పోరుబాట చేపట్టింది. మొదటిదశ పోరుబాటలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తాలూకా కేంద్రాలలో సాయంత్రం 6 గంటల నిరసన దీక్షలు జరిగాయి.

## శ్రీకాకుళం

ప్రతీ నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శ్రీకాకుళం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు సిహెచ్.రవీంద్ర, జిల్లా కార్యదర్శి హెచ్.అన్నాజీరావు, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు జి.చిన్నారావు, కె.సురేష్ కుమార్, నాయకులు అర్జున్, దుర్గారావు, కె.వెంకట్రావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**టెక్కలి:** అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకటో తేదీన జీతం, బకాయి లు, డీఏలు, పీఎఫ్, ఏపీజీఎల్ఐ తదితర ఆర్థిక బకాయిలను సకాలంలో చెల్లిస్తామని మాట ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని మరిచి పోయిందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డిసెంబర్ 27న స్థానిక ఇందిరా గాంధీ కూడలి వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చేపట్టిన ధర్నా శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. జిల్లా సహాధ్యక్షులు కె.దాలయ్య, టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి మండలాల యూటీఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం:** ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని యుటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. డిసెంబర్ 27న తహసీల్దార్ కార్యాల యం వద్ద ఆందోళన చేపట్టారు.

పలాస రూరల్: పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. యుటియఫ్ కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా అకడమిక్‌సెల్ కన్వీనర్ ఎల్వీ చలం, రాష్ట్ర కౌన్సిలర్ చిట్టిబాబు, పలాస, వజ్రపుకొత్తూరు మండల శాఖ నాయకులు పాల్గొన్నారు.

**సోంపేట:** ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక బకాయిల ను వెంటనే విడుదల చేయాలంటూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం స్పందించకుంటే దశలవారీ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లండ బాబూరావు, మండలశాఖ అ?ధ్యక్షుడు సాప కూర్మా రావు, జగదీష్, దాసరి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

**ఆమదాలవలస:** ఆమదాలవలస మండల తహసీల్దార్ కార్యాల యం ఎదుట బుధవారం సరుబుజ్జిలి, బూర్జ, లక్ష్మీనర్సుపేట, ఆమదాలవలస మండలాలతో పాటు మున్సిపాలిటీకి చెందిన యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి టీవీటీ భాస్కరరావు, జి.రామచంద్రమూర్తి, మురళీధర్ మాట్లాడుతూ.. బకాయిలు తక్షణమే చెల్లించాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించకో కత ప్పదని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

**పొందూరులో** ధర్నా అనంతరం తహశీల్దార్ వై.వి ప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.గౌరీశ్వరరావు, నాయకులు జి.గోపాలరావు, బి.మహేష్, బి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు. రణస్థలం ధర్నా అనంతరం తహశీల్దార్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రవికుమార్, ఎస్.స్వర్ణ కుమారి, డి.కోటేశ్వరరావు, డి.రామారావు తదితరులు పాల్గొన్నారు. పలాస తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, సిద్ధు, ఎల్.వెంకటాచలం, బి.చిట్టిబాబు, జి.కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం

పిఎఫ్, ఏపీజిఎస్ఐ తథతర ఆర్థిక బకాయిలు సకాలంలో చెల్లిస్తామని చెప్పి ప్రభుత్వం మాటతప్పిందని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కరరావులు ఏకరువు పెట్టారు. ప్రస్తుతం 18096కోట్లు బకాయిలును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక బకాయిలు సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా యుటియఫ్ పిలుపు మేరకు స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఓకు వినతిపత్రం అందించారు. ధర్నాలో యుటిఎఫ్ ప్రతినిధులు రాజ కుమారి, పైడిరాజు, క్రిష్ణారావు, మహేష్, కె.నాగేశ్వరరావు, తదితరు లు పాల్గొన్నారు.

## విజయనగరం

**శృంగవరపుకోట :** డిఏ, పిఆర్‌సి బకాయిల సాధన కోసం ఉపాధ్యాయులు యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్

కార్యాలయం వద్ద ఆరు గంటలు ధర్నా నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు, కార్యదర్శి రాజగోపాల్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కోట ఉపాధ్యాయులు జీవీ రమణ, గూనూరు వెంకట్రావు, ఆశకపు శ్రీనివాసరావు, ఎంవిఎస్ నారాయణ, డి. తిరుపతిరావు, ఎవి లక్ష్మి, జామి ఉపాధ్యాయులు ఎం. తాతంనాయుడు, వి. వాసుదేవరావు, జి. రాజారావు, కే. వెంకట్రావు, వేపాడ నుంచి ఇమంది జగదీశ్వరరావు, రామసత్యం, కొత్తవలస నుంచి వెంకట్ నాయుడు, విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.

**భోగాపురం:** ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని భోగాపురం యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఉపాధ్యాయులు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్, కే శ్రీనివాసరావు, సురేష్ కుమార్, కుసమకుమారి తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావాల్సిన డీఏ, పీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పిఆర్‌సి తదితర ఆర్థిక బకాయిలు సుమారు రూ. 18,096 కోట్లుగా ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. తాలూకా కేంద్రంలో 6గంటల ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయగౌరి, జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు అజరు కుమార్, సత్యన్నారాయణ, మండలం, పట్టణ నాయకులు బత్తుల శ్రీనివాస్, సుధాకర్, శంకరరావు, రామారావు, జ్యోతి, కస్తూరి, శుభలక్ష్మి, కామేశ్వరి, మహేష్, రాధాకృష్ణ, చిట్టి బాబు, పెద్ద సంఖ్యలో నియోజకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజయనగరం టౌన్:** ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయనగరం తాలూకా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా శిబిరానికి సిహెచ్ తిరుపతి నాయుడు అధ్యక్షత వహించగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జేఆర్సి పట్నాయక్, జెఎవిఆర్కె ఈశ్వరరావులు మాట్లాడుతూ పిఆర్సి, డిఎ ఎరియర్లు, పిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు సరెండర్ లీవ్ వంటి ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శులు ఎన్ సత్యనారాయణ, పి వాసుదేవరావు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబరు పి శ్రీనివాసరావు, విజయనగరం టౌను, విజయనగరం రూరల్, గంట్యాడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 18096 కోట్ల బకా యిలు తక్షణమే చెల్లించాలని యూటీఎఫ్ నాయకులు పడాల చంద్ర శేఖర్, ఇ.రాములప్పడు, ఎ.వైకుంటరావు, నిర్మల, ప్రసాదరావు ప్రభు త్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం భోగాపురం మండల కార్యాల యాల కూడలిలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా యూటీఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17వ తేదీ వరకు జీతాలు ఇవ్వకపోవడం దారునంగా ఉందన్నారు. ఆగస్టు 24న జరిగిన జాయంట్‌సాఫ్ట్ కౌన్సిల్ సమావేశంలో ఈ ఏడాది సెప్టెంబరు నాటికి అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం, ఆర్థిక శాఖ అధికారులు ఇచ్చిన హామీలు ఈనాటికి నెరవేరలేదన్నారు.

**అనకాపల్లి**

**భీమునిపట్నం :** ఆర్థిక బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ భీమిలి మండల కమిటీ ఆధ్వర్యాన బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎ. పైడిరాజు మాట్లాడుతూ, ఉద్యోగుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను విస్మరించిందన్నారు. అనంతరం తహశీల్దార్ సిహెచ్ వి.రమేష్కు యూనియన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పాడ రాము, మండల అధ్యక్షులు ఎం. రామకృష్ణ, ఆడిట్ కమిటీ జిల్లా సభ్యులు అప్పల శ్రీను, నాయకులు రాంబాబు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**పెందుర్తి :** పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు దాదాపు రూ. 18 వేల కోట్ల ఆర్థిక బకాయిలు నిలిచిపోయాయన్నారు. అవసరాల కోసం ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులను పొందలేని దుస్థితి ఏర్పడు తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు. అనంతరం అనంతరం పెందుర్తి తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడనా అప్పారావు, జిల్లా సహాధ్యక్షులు ఎన్.ప్రభాకర్, రొంగలి ఉమ, జిల్లా కోశాధికారి కె. రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, నాయకులు సామా రాజులు, ఎర్రినాయుడు, బిఎన్. రవి, అవతారం తదితరులు పాల్గొన్నారు.

**నక్కపల్లి:** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం ఆందోళన చేపట్టారు. ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని, పిఎఫ్, ఏపీజిఎస్ఐ బకాయిలు 18,096 కోట్లు చెల్లించాలని, బకాయి పడ్డ డిఏలు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, జీవో 117, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు, సమస్యలు పరిష్కరించకుంటే దశలవారిగా ఆందోళన ఉదృతం చేస్తామని ఉపాధ్యాయుల స్పష్టం చేశారు. యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, జిల్లా

కోశాధికారి జె రాజేష్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.రాజబాబు, నక్కపల్లి అధ్యక్షులు డిర్కె శాస్త్రి, సీనియర్ నాయకులు పి.వెంకటరావు, ప్రధాన కార్యదర్శి జి.మహేష్, కెవిసి సత్యనారాయణ, రాంబాబు, పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

**పాడేరు**

ప్రతి నెలా 1వ తేదీన జీతం, మెరుగైన పీఆర్సీ, సకాలంలో డీఏలు, ఇతర ఆర్థిక బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు, కార్యదర్శులు చీకటి నాగేశ్వరరావు, మహేశ్వరరావు. అన్నారు. బకాయిలు చెల్లించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేప ట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తహసీ ల్దార్కు వినతిపత్రం అందజేశారు.

**రంపచోడవరం :** ఉపాధ్యాయులకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించ దంతోపాటు పీఆర్సీ, డీఏ బకాయిలను చెల్లిం చాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై. విల్సన్ బాబు, ప్రధాన కార్యదర్శి జి. విశ్వరాజ్ తదిత రులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యా యులు డిసెంబర్ 27న తహసీల్దారు కుమార్ బాబుకు వినతిపత్రం అందించారు. యుటియఫ్ ప్రతినిధులు కె. అది రెడ్డి. చుక్కా సనాతన్ బాబు, కారం సూరిబాబు, వెంగళరావు, లింగన్న, మహేష్, శ్రీనివాసు దొర పాల్గొన్నారు.

**చింతూరు :** యుటియఫ్ ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వ హించారు. సంఘ జిల్లా కార్యదర్శి పండా క్రిష్టయ్య మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని జీవో ఉన్న ప్రభుత్వం చెల్లించడం లేదని ఆరోపించారు. కన్నారావు. ముత్తయ్య. సోమరాజు, హరినాథ్, తులసి, లలిత, సీతాకుమారి పాల్గొన్నారు.

**అడ్డతీగల:** యుటియఫ్ ఆధ్వర్యంలో అడ్డతీగల మండల పరిషత్తు కార్యాలయం వద్ద దీక్ష చేపట్టారు. యూటీ ఎఫ్ జిల్లా కోశాధికారి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ దొర, రాఘవులు, రాంబాబు, వెంక టేశ్వరరావు, రమణ, పైడిమల్లి, లక్ష్మణ్ రెడ్డి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

**అరకులోయ పట్టణం :** యుటియఫ్ ఆధ్వర్యంలో అరకులోయలో ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. తహసీల్దారు కార్యాలయం ఆవరణలో బైరాయించారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్, ఆర్జిత సెలవుల బకాయిలు వెంటనే చెల్లించాలని, యుటియఫ్ నాయకులు చిట్టిబాబు. దేముడు, కె రఘునాథ్, రాంబాబు, గంగరాజు, బాలకృష్ణ, బాబూరావు. తదితరులు పాల్గొన్నారు.

**కోనసీమ**

**అమలాపురం గ్రామీణం :** ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యో గులు, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.టి.వి. సుబ్బారావు డిమాండ్ చేశారు. అమలాపురం తహసీ ల్దార్ కార్యాలయం ఎదుట డిసెంబర్ 27 సాయంత్రం యూటీఎఫ్ ఆధ్వ ర్యంలో ఆర్థిక బకాయిల విడుదలపై ధర్నా నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలపై హామీ ఇచ్చినా నెరవేరకపో వడం సరికాదన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి చంద్రకళ, కె. శ్రీనివాస్, సంక్షేమ పథకం బాధ్యుడు. చంద్రరావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

**ముమ్మిడివరం:** ముఖ్యమం త్రిగా జగన్మోహన్రెడ్డి పాలనలో ఉ ద్యోగులు జీతాల కోసం నిరసనలకు దిగాల్సి రావడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వర రావు అన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ముమ్మిడివరంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట సంఘ జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ఆర్థిక కార్యదర్శి సీహెచ్ కేశవరావు, పి. శ్రీనివాసరావు, మురుగేశ్వరరావు, ముమ్మిడి వరం, ఐ.పోలవరం, అయినవిల్లి యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**రామచంద్రపురం:** రామచంద్రపురం పురపా లక సంఘ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ రామచంద్రపురం పట్టణ, మండల, కె.గంగవరం, రాయవరం మండల శాఖల ఉపాధ్యాయులు బుధవారం సాయంత్రం ధర్నా చేసి, వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. వి. రాఘవులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు జి. సీతాదేవి, జిల్లా కార్యదర్శులు రాయుడు శ్రీనివాస్, ఎం. ప్రదీప్ కుమార్, రామచంద్రపురం పట్టణ, మండల, కె.గంగవరం మండల శాఖల అధ్యక్ష, కార్య దర్శులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మండపేట:** ఉపాధ్యాయులకు రావలసిన రూ.18వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ యుటీఎఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 27 రాత్రి స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. పీఆర్సీ, డీఏ, ఎపిజిఎల్ఎస్ఐ, పీఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె. గోపాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు సురేంద్రకుమార్, కార్యవర్గ సభ్యురాలు చైతన్య, సీఐ టీయూ నాయకురాలు కె.కృష్ణవేణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

**రాజమహేంద్రవరం అర్బన్/కోరుకొండ:** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెలిలంచాలని డిమాండ్ చేస్తూ రాజమహేంద్ర వరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కోరుకొండ, సీతానగరం, గోకవరం మండల శాఖల ఆధ్వర్యంలో కోరుకొండ అల్లూరి సీతారామరాజు జంక్షన్ సమీపంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ ధర్నాలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ మాట్లాడారు. ప్రభుత్వం ఒకటో తేదీన జీతాలు ఇవ్వడంలేదని,

రాష్ట్రంలో ఉద్యోగుల పట్ల స్నేహపూరిత వాతావరణం లేదన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు వెంటనే నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.షరీఫ్, కోశాధికారి ఈవీఎస్ఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శులు రవిబాబు, రమేష్‌బాబు, దయానిధి,యూటీఎఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎం.విజయగౌరి, ఆడిట్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కె. నాగభూషణం, కోరుకొండ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు శివబాబు,రాజేష్, 3 మండలాలకు చెందిన పలువురు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పశ్చిమగోదావరి

**భీమవరం రూరల్ :** ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి. గోపీమూర్తి డిమాండ్ చేశారు. డిసెంబర్ 27 సాయంత్రం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.గోపీమూర్తి మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్సి, డిఎ, మెడికల్ రీయింబర్స్మెంట్, జిఎల్ఎస్ఐ పిఎఫ్, సరెండర్ లీవ్ బకాయిలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.18 వేల కోట్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కె.రామకృష్ణప్రసాద్, పికెఎస్సి హెచ్. సాయిరాం, డి.ఏసుబాబు, సిహెచ్.కుమార్, బాల్జి, రాష్ట్ర కౌన్సిలర్ బిజెవిడి రాజ్యలక్ష్మి, మండల బాధ్యులు కె.త్రిమూర్తులు, వి.రమణరాజు, బి. నాగబాబు, ఎస్. గోవింద్, కెకె. మల్లేశ్వరరావు, బిఆర్. అంబేద్కర్ స్వామి, ఎం.శంకర్, సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

**తణుకు రూరల్ :** ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు ఇవ్వడంతో పాటు పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డిఎల బకాయిలు విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టిజె. జయకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక కోర్టు వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ ప్రతి నెలా 17వ తేదీ వరకు జీతాల కోసం, పెన్షన్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ " కార్యక్రమంలో టిఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

**ఆచంట (పెనుమంట్ర)** మార్టేరు సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా, సాయంత్రం శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనుబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పెనుమంట్ర అధ్యక్షులు సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బిఎనివి. సత్యనారాయణ, ఆచంట అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ కుమార్, కాశీవిశ్వనాథం, పెనుగొండ ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాస్, ఎస్. విశ్వనాథం, బండి ప్రసాద్ పాల్గొన్నారు.

**పాలకొల్లు :** పాలకొల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం డిటికి వినతిపత్రం అందించారు. ధర్నాకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం హాజరయ్యారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండు పద్మావతి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి సరిపల్లి జయప్రభ, జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎంవి. రాజశేఖర్, పిల్లి శ్రీనివాస్, నాయకులు శ్రీనివాసరావు, పంతం రామ్మూర్తి నాయుడు, ఎస్. రాంజీకుమార్, కె. త్రినాథ్, జి.ప్రకాష్ రావు, నాగరాజు, సిఐటియు నాయకులు దేప సుధాకర్ పాల్గొన్నారు.

**నరసాపురం టౌన్ :** స్థానిక తహశీల్దార్ ఎమ్.ఫాజిల్కు యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు మార్కండేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.కృష్ణ కుమారి, జిల్లా ఆడిట్ "కమిటీ సభ్యులు జిఎస్– ఎస్ఆర్.స్వామి, పి.శ్రీను, నిరసన తెలుపుతున్న నేతలు వాస్, మండల అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్.అజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కె. మాణిక్యాలరావు, చంద్రకుమార్, మొగల్తూరు అధ్యక్షుడు సి హెచ్.కృష్ణమోహన్, సిహెచ్. శ్రీనివాస్ పా ల్గొన్నారు.

### ఏలూరు

ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, పిఆర్సి,డిఏలు, పిఎఫ్, ఏపీజిఎల రుణాలు తదితర ఆర్థిక బకా యిల సాధనకోసం యుటిఎఫ్ పోరుబాట పట్టింది. స్థానిక కలెక్టరేట్ వద్ద డిసెంబర్ 27 సాయంత్రం ఐదు గంటల యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో యుటి ఎఫ్ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముస్తఫా అలీ, రవికుమార్, జిల్లా నాయకులు పీవీ నరసింహారావు, కనకదుర్గ, సుభాషిణి, రంగమోహన్, పూర్ణశ్రీ,కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు.

### కృష్ణా

**మచిలీపట్నం :** ఉద్యోగులకు బకాయిలు తక్షణమే చెల్లించాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 27 సాయంత్రం 5గంటల నుండి రాత్రి 9గంటల వరకు బందరు ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో కలక్టరేట్ ధర్నా చౌక్ లో మచిలీపట్నం నగరశాఖ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పిఆర్సి బకాయిలతో బాటు అన్ని రకాల ఆర్థికపరమైన బకాయిలు చెల్లింపులు చేయాలని, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు చెల్లించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బందరు నగరశాఖ, గూడూరు మండల శాఖల ప్రధాన కార్యదర్శులు ఆర్.వెంకటేశ్వ రరావు, ఓ.వి. నాగేంద్రరావు, కె.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

**ఉయ్యూరు :** ఉయ్యూరులో నాగళ్లరాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రం ఆవరణలో ఉపాధ్యా యులు నాలుగు గంటలపాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యూరు, కంకిపాడు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, పామర్రు, పెనమలూరు, మొవ్వ మండలాల ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమానికి హాజరుకాగా పీవీరమణ, జీపీఎస్ రావు, సీహెచ్ శంకర్, ఎంవి వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొ న్నారు.

**అవనిగడ్డ :** యుటిఎఫ్ ఆధ్వర్యంలో అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు జిల్లా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి శివరామకష్ణ, జివేంద్రరావు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి శ్రీధర్ స్వామి, నాగాయలంక మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు టి శ్రీను బాబు, బి సాంబశివరావు, చల్లపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యు నాంచారయ్య. కే రవీంద్ర ఏ సంధ్యారాణి శాంతకుమారి సింహాద్రి శ్రీనివాసరావు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్:** ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా అందడంలేదని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకరరావు పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు యూటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కృష్ణాజిల్లా కార్యదర్శి వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

**గన్నవరం :** ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 27 సాయంత్రం రెవెన్యూ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీద వరప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతినెల 1వ తేదీన జీతం చెల్లించాలని, పిఎఫ్ సదుపాయాన్ని కల్పించాలని, ఇంకా అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

**ఎన్.టి.ఆర్.**

**నందిగామ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు బుధవారం నందిగామ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు ఉపాధ్యాయులు ధర్నా చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, పెన్షన ఉద్యోగులకు బకాయి పడ్డ పిఆర్సి బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నందిగామ ఆర్.డి.ఓ. పి. సాయిబాబుకు వినతిపత్రం అందజేశారు. తొలుత ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలవాల సుందరయ్య ధర్నా శిబిరం ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి బుద్దుకోలు రమణయ్య, పెన్షనర్స్ నందిగామ సబ్ ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షులు గుప్తా, ప్రసాద్ యుటిఎఫ్ ఉపాధ్యాయు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**విస్సన్నపేట :** ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని బి.సిహెచ్.వి. సూర్యనారాయణ డిమాండ్ చేశారు. విసన్నపేట మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సాయంత్రం ఐదు గంటల నుండి ధర్నా నిర్వహిం చారు. ప్రభుత్వం పాత బకాయిలు వెంటనే చెల్లించాలని ఫ్లకార్డ్స్తో ధర్నా నిర్వహించి డిమాండ్ నోటీసు తహశీల్దార్కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రామకష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు, విస్సన్నపేట యుటిఎఫ్ శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటరామయ్య, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**కంచికచర్ల:** పిఆర్సి పెండింగ్తో పాటు డీఏ బకాయిలు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూటియఫ్ ఆధ్వర్యం లో డిసెంబర్ 27 స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శంకరబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల, వీరులపాడు మండలశాఖ ఉపాధ్యాయులు, యూటియఫ్ జిల్లా కార్యదర్శి డి. హరిప్రసాద్, జిల్లా సభ్యులు పులి శ్రీనివాసరరావు, జిల్లాకౌన్సిలర్లు, ట్రెజరర్ ఎ. సురేష్, విజయకుమార్, గాలిబ్, యం. నిర్మల పాల్గొన్నారు.

**జగ్గయ్యపేట:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆ పిఎఫ్, ఏపీజిఎస్ఐ, మరియు డిఏ ఎరియర్లు, సరెండర్ లీవులు, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు తదితర ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, అదే విధంగా ప్రతి నెల ఒకటవ తారీఖునే ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని కోరుచూ బుధవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట తహసిల్దార్ కార్యాలయం ముందు తాలూకా స్థాయి ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం. కష్ణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జె. సుధానంద్, షేక్ హుస్సేన్ సాహెబ్, జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. పల్లవి, జి.ముక్తేశ్వర రావు, వత్సవాయి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు అజ్మీర్ శ్రీనివాస రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రైమర్ సాహెబ్, జయ సుధ పాల్గొన్నారు.

**ప్రకాశం**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 27 సాయంత్రం జిల్లాలోని తాలూకా, మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన పీఆర్సీ, డీఏ బకాయిలు, సరెండర్ లీవులు, పీఎఫ్, ఏపీజీఎల్ఐ రుణాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఆర్సీ, రెండు డీఏల బకాయిలు సుమారు రూ. 12వేల కోట్లు, సరెండర్ లీవు బకాయిలకు

సంబంధించి రూ.4500 కోట్లు ఉన్నా ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు. పీఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్లు, పార్ట్ ఫైనల్ బకాయిలు మరో రూ.1,500 కోట్లు ఉందన్నారు. గత ఆగస్టులో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో అన్నిరకాల బకాయిలు సెప్టెంబరులో చెల్లిస్తామన్న ప్రభుత్వం ఇంతవరకూ ఇచ్చిన పరిస్థితి లేకుండాపోయిందన్నారు. ఎస్.రవి అధ్యక్షతన జరిగిన ధర్నాలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి డి.వీరాంజనేయులు, జి. ఉమామహేశ్వరి, చిన్నస్వామి, బాలరాజు, వెంకయ్య, ఝాన్సీ, ఎస్వి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మార్కాపురం:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి శ్రీరాములు, ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి వెంకటేశ్వర్లు, పి అల్లూరిరెడ్డి, నాసరయ్య, చంద్రశేఖరయ్య, శ్రీనివాస నాయక్, వివిధ మండలాల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కనిగిరి:** ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సాయంత్రం కనిగిరి పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్క్ వద్ద ఉపాధ్యాయులు నిరసన దీక్ష చేపట్టారు. దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్కే కాజా రహంతుల్లా, టి రమణారెడ్డి, ఏ పోతులూరయ్య, రాము, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కంభం :** బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ మహాధర్నాలో కంభం ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని కంభం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఐవి రామిరెడ్డి, కంభం మండల ప్రధాన కార్యదర్శి కె సునీల్, వి వెంకటేశ్వర్లు, ఐ, తిరుపతయ్య, లక్ష్మి రెడ్డి, డి, ఖాసీంవలి, మూడు మండలాల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నెల్లూరు

**ఆత్మకూరు అర్బన్ :** ఉపాధ్యాయులు ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి.శివప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు, ఎఎస్‌పేట, మర్రిపాడు, అనంతసాగరం, మండలాలతో కలుపుకొని ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావాల్సిన పి.ఆర్.సి బకాయిలు, డిఎ బకాయిలు, ఎపిజిఎల్ఐ లోన్లు బకాయిలు, పిఎఫ్ బకాయిలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం నుండి బివిఎస్ఆర్ సెంటర్ వరకు ఉపాధ్యాయుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి శివప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎం.గంగాధరం, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు ఎస్ వి ప్రసూన, ఎఎస్‌పేట యుటిఎఫ్ అధ్యక్షులు సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ మల్లికార్జున, అనిత, తబిత రాణి, అనంతసాగరం మండలం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, కే పెంచలయ్య, మర్రిపాడు మండలం యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుధాకర్ యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**కావలిటౌన్:** జీతాలు ప్రతినెలా 1న చెల్లించాలని యూటీఎఫ్ బుధవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. అనంతరం జిల్లా కార్యదర్శి మాధవరావు మాట్లాడుతూ జీతాలు, డీఏలు, పీఎఫ్‌లు ఆలస్యంగా వేస్తున్నారని, గతంలోలాగా 1వతేదీ నాటికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తిరుపతి

**సూళ్లూరుపేట :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అన్ని తాలూకా కేంద్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి ధర్నా కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా యుటిఎఫ్ తడ, సూళ్లూరుపేట దొరవారిసత్రం మండల శాఖల ఆధ్వర్యంలో సూళ్లూరుపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. యుటిఎఫ్ తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులు కే.శేఖర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కావూరు ప్రభాకర్, మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.రామ్మూర్తి,సి.హెచ్ జనార్దన్, కేటి నవీన్ కుమార్, రాంబాబు, దిలీప్ కుమార్, హుస్సేన్ భాషా, ఓంకారం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రం అందజేశారు.

**పుత్తూరు టౌన్‌లో :** పుత్తూరు ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట నిరసన తెలిపి తహశీల్దార్ పరమేశ్వర స్వామికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి, దాసరి మునెయ్య పాల్గొన్నారు. గూడూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తిల్లోనూ నిరసనలు జరిగాయి.

## చిత్తూరు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘం చిత్తూరు డివిజన్ నాయకులు, ఉపాధ్యాయులు బుధవారం డీఈవో కార్యాలయం ముందు సాయంత్రం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు

చెల్లించాల్సిన పీఆర్సీ, డీఏ, మెడికల్ రీయింబర్స్మెంట్, ఏపీజీఎల్ఐ, పీఎఫ్, సరెండర్ లీవు బకాయులు విడుదల చేయకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బకాయిలు విడుదల చేస్తామని సెప్టెంబరులో చెప్పినా, డిసెంబరు నెల ముగుస్తున్నా, ఇప్పటి వరకు నిధులు విడుదల కాకపోవడం దురదృష్టకరమన్నారు. బకాయిలు విడుదల చేసేంత వరకు నిరసనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రహనాబేగం, రెడ్డెప్ప, ఎస్పీ బాషా, ఏకాంబరం, సరిత తదితరులు పాల్గొన్నారు.

**అన్నమయ్య**

రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం సాయంత్రం రాయచోటిలో స్థానిక నేతాజీ సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. డిప్యూటీ తహశీల్దార్ రామాంజినేయులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.జాబీర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యా యులకు రావాల్సిన ఆర్థిక బకాయిలుతక్షణమే చెల్లించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దావూద్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శివా రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హఫీజుల్లా, రాజా రమేష్, కోశాధికారి రఫీ, చిన్నమండెం మండల అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, సహాధ్యక్షులు కిఫాయతుల్లా, ట్రెజరర్ ఆదిల్, రెడ్డి ముని సుధాకర్, వీరబల్లి మండల అధ్యక్షులు నాగార్జున, మండల ప్రధాన కార్యదర్శి అమీనుల్లా, సుండుపల్లె మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకరయ్య,శశి కిరణ్ లక్కి రెడ్డి పల్లి అధ్యక్షులు రఖీబ్, గాలి వీడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రియాజ్, ఇమ్రాన్, నాయకులు చాన్ బాషా, శ్రీనివాసులు, రెడ్డి బసయ్య పాల్గొన్నారు.

**మదనపల్లి :** యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పురంవెం కటరమణ, గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు, రూరల్ అధ్యక్షుడు గాలి రవీంద్ర ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో యుటిఎఫ్ డివిజన్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఎగవేంటి సుధాకర్, ప్రధానకార్యదర్శి మల్లేశ్వరబాబు, డివిజన్ నాయకులు, విజరుకుమార్, శైలేష్, అంజాద్, గంగులప్ప, ఆదినారాయణ, సురేంద్ర, వెంకటయ్య, ఉత్తన్న పాల్గొన్నారు.

**రాజంపేట అర్బన్ :** యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వెంకట సుబ్బయ్య, రమణమూర్తి, రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్ రాజు, సీనియర్ నాయకులు నాగేశ్వర గౌడ్, రాజంపేట, పెనగలూరు, పుల్లంపేట, నందలూరు, ఓబులవారి పల్లి మండలాల ఉపాధ్యాయులు నాగేంద్ర, వీరయ్య, శివ కుమార్, వెంకట రమణ, విశ్వనాథ్, నరసింహారావు, మాధవ మూర్తి, రమేష్, హరినాథ్, కృపా నందం, నాగూరు రవి, మంజుల వాణి, తులశమ్మ, రెడ్డెమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

**పీలేరు :** తహశీల్దారు కార్యాలయం ముందు పీలేరు డివిజన్ స్థాయి నాయకులు, సభ్యులు సంయుక్తంగా ధర్నా చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎస్.శివారెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు విశ్వనాథ్‌రెడ్డి, కోశా ధికారి బి.చంద్రశేఖర్, జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు జి.రాధాకృష్ణ, చిత్తూరు జిల్లా కార్యదర్శి ఈశ్వర్ మహేంద్ర, నాయకులు సుధాకర్, వేణుగోపాల్ చెంగారెడ్డి, మస్తాన్, కృష్ణమూర్తి, కామేశ్వర, రెడ్డెప్ప, పుల్లయ్య, ఆదినారాయణ, అహంతుల్లా, ఆనంథరెడ్డి, శ్రీధర్, రాజ, వెంకటరమణ, రుద్రయ్య, సుధాకర్, సుబ్రహ్మణ్యం, జయరామ్, గోపాల్ రెడ్డి, రఫీ, విజయ కుమార్, హరినాథ్, రెడ్డప్ప పాల్గొన్నారు.

**కడప**

ఉద్యోగ, ఉపాధ్యాయులు అవసరాల కోసం దాచుకున్న పొదుపు సొమ్మును చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం పట్ల అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతూ బుధవారం సాయంత్రం కడప తాసిల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆరు గంటల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

ఈ ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి డి ఎ బకాయిలు 7,382 కోట్లు కొత్త డిఏ బకాయిలు 4884 కోట్లు పిఎఫ్ లోన్లు పార్ట్ ఫైనల్ పేమెంట్లు 1000 కోట్లు ఎపిజిఎల్ఐ లోన్లు ఫైనల్ పేమెంట్లు 330 కోట్లు సరెండర్ లీవ్ లు 4500 కోట్లు మొత్తంగా సుమారు 18096 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్ లో ఉంచిందని తెలిపారు. గత ఆగస్ట్ నెలలో ఉద్యోగులతో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో సెప్టెంబర్ లోపు అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రులు, అధికారులు చెప్పిన హామీ ఇంతవరకు నెరవేరలేదని విమర్శించారు. బకాయిలు కోసం ఎప్పుడు ప్రాతినిధ్యం చేసినా తరువాత నెలలో ఇస్తామని చెప్పడం తప్ప ఆచరణలో ఏ విధమైన పురోగతి లేదని తెలిపారు. ఇలా బకాయిలు వాయిదా లమీద వాయిదా వేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్థిక బకాయిల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో జనవరి 3వ తేదీన కలెక్టరేట్ ఎదురుగా 12 గంటల ధర్నా, విజయవాడలో జనవరి 9,10 తేదీలలో 36 గం. ల ధర్నా చేపట్టనున్నామని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు వై రవికుమార్ జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఏజాస్ అహ్మద్, సివి రమణ నాయకులు కరీముల్లా, సూర్య కుమార్, శ్రీకాంత్, శివ శంకర్, శివకుమార్ రాజు, చంద్రశేఖర్, జావీద్, గోపినాథ్, మస్తాన్ భాష,బాబు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కడప తహసిల్దార్ పి శివరామిరెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు.

**కర్నూలు**

ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు రవికుమార్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిసెంబర్ స్థానిక ధర్నా చౌకు వద్ద ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి యహోసేవ జయరాజు, దుర్గాప్రసాద్, ఇబ్రహీం, చంద్రకళ, విజయలక్ష్మి, అనిల్, రఫీక్, మోహన్, తిమ్మన్న, మార్క్, నాగరాజు, బాలరాజు, రాములు, వెంకటేశ్ పాల్గొన్నారు.

**ఎమ్మిగనూర్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ నాయకులు, దావీదు, యన్. నాగమణి, జె. యల్లప్ప, యస్. నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దశలవారి పోరాటాలలో భాగంగా ఎమ్మిగనూరు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల సాధనకై యుటిఎఫ్ పోరుబాట ధర్నా చేయడం జరిగింది.

ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒకమాట అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకమాట చెబుతూ ఉద్యోగులను, ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. 2022 సంవత్సరం జనవరి నెల డిఏ అరియర్స్ పిఎఫ్ వారికి జమచేసి సిపిఎస్ వారికి ఇవ్వాల్సిన 90% క్యాష్ జమ చేయలేదని అలాగే ఏపీ జి ఎల్ ఐ, జిపి పిఎఫ్ లోన్లు గత మార్చి నెల నుండి చెల్లించడం లేదన్నారు. పిల్లల చదువులకు, వివాహాలకు, ఆరోగ్య ఖర్చులకొరకు జీతంలో నుండి దాచుకున్న సొమ్మును తిరిగి చెల్లించకపోవడంతో ఉపాధ్యాయులు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సరెండర్ లీవు ఎన్ క్యాష్ మెంటు గత 2సంవత్సరాల నుండి చెల్లించడం లేదని తెలిపారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రావలసిన సుమారు 18,000వేల కోట్ల ఆర్థిక బకాయిలన్నింటిని తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో ఉధృతంగా ఆందోళన పడతామని తెలిపారు. ధర్నా అనంతరం ఎమ్మిగనూరు డిప్యూటీ తహసీల్దారు జ్యోతిర్మయి కి యుటిఎఫ్ ఎమ్మిగనూరు డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో మల్లారి నాగరాజు, కౌలన్న, రాజు, చంద్రపాల్, శివకుమార్, ప్రసాద్, సుధాకర్, నాగరాజు, రాఘవేంద్ర, ఆంజనేయ, నాయక్, జయమ్మ జినేయులు, భాస్కర్, చిన్న యల్లప్ప, నారాయణ, నాగేశ్వరావు, బాబు, రవి, సుధాకర్, పరమేష్, అయ్యస్వామి, బసవరాజు, వీరభద్ర, మూర్తి, మల్లికార్జున పాల్గొన్నారు.

**శ్రీ సత్యసాయి**

ఆర్థిక బకాయిల విడుదల కోసం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ పెనుకొండ డివిజన్ వారి ఆధ్వర్యంలో యుటిఎఫ్ చేపట్టిన దశలవారి పోరుబాటలో భాగంగా పెనుకొండ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సాయంత్రం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి తక్షణం స్పందించి ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేసారు. 2023 ఆగష్టు 24 వతేది న జరిగిన జాయింట్ స్థాఫ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి వర్గ ఉప సంఘం పూర్తి బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ హామీ అమలు కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని సుధాకర్ అన్నారు. ఎం.ఆర్.ఓ.కు ఆర్థిక బకాయిల వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ జిల్లా కార్యదర్శి నరేష్ జిల్లా సీనియర్ నాయకులు నారాయణ స్వామి, జిల్లా మహిళా కన్వీనర్ హసీనా బేగం, కృష్ణా నాయక్, రమేష్, ఉపేంద్ర, గంగాధర్, మారుతీ, రవీంద్రనాథ్, రామాంజినేయులు, నరసింహుడు,ఆదిజినేష్ గోవిందప్ప రాధమణి వెంకటేష్, ప్రభాకర్ నాగేంద్ర, నరేష్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

**మడకశిర :** ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు భూతన్న, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప, వై. జోగప్ప, గుడిబండ మండల అధ్యక్షులు డి. నరసింహప్ప, నరసింహమూర్తి, బి. ఈశ్వర్, పి. ఓబన్న, వెంకటరమణ, సూర్య ప్రకాష్, సురేష్, సుదర్శన్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు. కదిరి టౌన్ :ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారం కదిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి తాహెర్ వలి, మధుసూదన, భార్గవ, జబివుల్లా, కిషోర్, ఫయాజ్, బ్రహ్మేంద్ర, రవి వర్ధన్ రెడ్డి, నజీర్‌బాషా, ఆజం భాష, రియాజ్, రాంప్రసాద్ నాయక్, ఖాజా మొహిదీన్, రమణ నాయక్, చైతన్య, సునీల్ కుమార్, వెంగమ నాయుడు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**ధర్మవరం టౌన్ :** ప్రతినెలా 1వతేదీన వేతనాలు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ధర్మవరం జోన్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతినెల 1వతేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న అన్నిరకాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ యుగేశ్వరీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, హరికృష్ణ, గోపాల్‌రెడ్డి, సకలచంద్రశేఖర్, పెద్దకోట్ల సురేష్, హరిశంకర్, రవిశేఖర్, ఆదిశేషు, ఆంజనేయులు, బాలాజీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డుల అమలు ఉత్తర్వు**

**GOVERNMENT OF ANDHRA** PRADESH

**ABSTRACT**

School Education - Enabling the students in Govt. Schools of Andhra Pradesh to achieve high-end global jobs in the futuristic technologies and opportunities - Provisioning of Future Skills Experts by the Engineering Colleges to the mapped 6,790 Government High Schools in the State at the rate of one Expert for 3 Schools to equip the students to upskill in the next generation education - Orders - Issued.

**SCHOOL EDUCATION (PROG.IV) DEPARTMENT**

**G.O. Ms.No. 98** **Dated: 20.12.2023**

**Read the following:**

1. From the Commissioner of School Infrastructure, File No. ESE-02-31021/57 /2023-IT-CSE (Computer No. 2217742).
2. U.O. Note No. 342/2023, G.A. (Cabinet) Deptt, dt 06.11.2023.

** ** **

**ORDER:**

The Government of Andhra Pradesh is committed to enabling and preparing the students studying in the Government schools to get high-end global jobs in futuristic technologies. To achieve this, it is focusing on transforming education in Government schools to make students to learn the skills to enable and prepare them for the future technologies. Since 2019, Government has been on a continuous endeavour to ensure that the young generation of Andhra Pradesh studying in Govt. schools, become globally employable citizens.

- In Academic Year (AY) 2019-20, English was made as a medium of instruction in all the 45,000 Govt. schools. Today all the 41 lakh students studying in Govt. schools are getting education in English medium.
- In AY 2020-21, Govt. introduced the Bilingual textbooks in the subjects of Science, Social Science and Mathematics subjects.
- In AY 2022-23, to provide the students with national and global platforms for learning and recognition, for providing the best content in Science, Social Science and Mathematics, AV bilingual content from Byjus' is being used by the Government in all the Govt. schools, to further strengthen the learning quality of the students. The Class VIII students and teachers were provided 5,18, 740 personal TABS for learning enhancement with the Byjus' App and content preloaded for the purpose of learning.
- In AY 2023-24, under the flagship program of Nadu Nedu, digitization of the school infrastructure is being done through 30,213 Interactive Flat panels (IFPs) in High schools and 10,038 Smart TVs in Primary schools. Inthe le-over classrooms the IFPs and Smart TVs will be provided by 21st Dec, 2023. Government has also approved the proposal to enter into agreement with ETS ( Education Testing Services) for providing the opportunity for improving the speaking of English and enhancing the TOEFL preparation for the examination of students studying in Govt. schools.
- Provided robust High-speed Internet connectivity to Schools, for better utilization of Digital Infrastructure.

2. In pursuit of the sustainable development goal, the Government have launched various flagship programmes, i.e., Jagananna Ammavodi, Jagananna Gorumudda (MDM), Jagananna Vidya Kanuka (JVK), Manabadi Nadu-Nedu, several academic and administrative reforms, etc., to improve the school education value chain and provide excellent facilities in Government Schools with the ultimate objective of improving the learning outcomes of children studying in all Government schools.
3. As per the McKinsey Global report, India's core digital sectors like Information Technology and Communications could double in size by 2025. The productivity unlocked by the digital economy could create 60 to 65 million jobs (for India) by 2025, many of them requiring functional digital skills.
4. Govt. of Andhra Pradesh constituted a committee for the purpose of designing the content of the Future Skills subject including academicians and industry experts from front running companies like Microsoft, Google, Amazon, Intel, NASSCOM, etc. Based on the inputs from the expert group and the analysis of the available content a complete set of subject content is being established from class 8th onwards. This subject will be introduced from 8th class onwards from the next year. The Commissioner, School Education in consultation with the Commissioner, School Infrastructure will give detailed proposal of modalities.

5. Govt. of Andhra Pradesh have designed the educational reforms to empower students to compete globally, equipping them with balanced and matured thinking and knowledge in emerging and future technologies such as artificial intelligence, data management, machine learning, Large Language Models (LLM), Data Analytics to bringing in LLM platform tools such as Chat GPT, Web 3.0, Augmented Reality, Virtual Reality, Internet of Things, Central Bank Digital Currency, Autonomous vehicles, 3D-Printing, Gaming, etc. To address the current learning requirements and to ensure appropriate class-specific learning outcomes, it is important that in early classes the students are exposed to these skills and their curriculum and practice is aligned.
6. Therefore, a resource person is needed from the Engineering Colleges to oversee the available digital infrastructure, to streamline digital infrastructure management, enhance security, support educators and students, and contribute to more efficient and effective educational processes. The current fi nal year B.Tech and M.Tech students within the State who are from Computer Science and Electronics background are the most updated knowledge person in this rapidly transforming field and hence are the best set of employable resource in this role.
7. It can be a valuable addition to ensure that schools are well-prepared for the digital demands of modern education. This resource person may be called as ***'Future Skills Expert'.***
8. Basic job chart of Future Skills Expert is as follows:
   i. Maintenance of Digital Assets within the school premises including IFPs, TABs and Smart TVs.
   ii. Usage of digital devices and assets in the High Schools by the teachers and students.
   iii. Teaching 'Future Skills' (digital technology related subjects) as Subject Teacher.
   iv. Training the teachers at school for 'technology led teaching' for teaching the students via digital assets.
9. The following benefits will result by deployment of the Future Skills Experts:
   a. Uniform coaching for all the students.
   b. The teaching of the students in future technology related subjects will enable them to compete for global job opportunities and perform well in the forthcoming time.
   c. It will also ensure continuity if students go from one school to another school both horizontally and vertically, as the audio-video content will be common among all the schools.
   d. The teachers' training will equip them to handle the classes with Technology led teaching methodology and thus upskill them for better delivery and training of the students.
   e. The goal of all the educational changes implemented by the GoAP over the past four years has been to help the young generation of Andhra Pradesh to become global citizens. Since 2019 Govt. has been on a continuous endeavor to ensure that the young generation of Andhra Pradesh studying in Govt. schools, become globally employable cit izens. Presently, knowledge base of the current Govt. lecturers and Director SCERT is limited and there are lacunae with respect to the futuristic technologies' knowledge base within the available resources of the department. Thus, there is need to overhaul the system through the recruitment of the Future Skills Experts.
   f. Students' capability to learn futuristic technologies will be enhanced and provides multifarious benefits.
10. Following Key Performance Indicators (KPis) can be achieved from provisioning of the 'Future Skills Expert':
   - Timely resolution of technical issues.
   - Feedback and satisfaction levels from teachers, students, and staff.
   - Adoption and utilization rates of digital tools and resources.
   - Improvement in student performance and engagement through technology.
   - Compliance with data privacy and security regulations.
11. In the current Academic Year students will start internship from 6th January, 2024. The usage of the Digital infrastructure and its maintenance will start from current Academic Year itself.

**Qualifications** for the Future Skills Expert:

B.Tech final year / M.Tech final year students (CSE & Electronics Branches) who were supposed to do one semester internship will be deployed as 'Future Skills Expert'.

**Remuneration:** Rs. 12,000 per month + Rs. 2/km per expert for commuting will be paid to the Engineering College.

12. Considering the above, Government hereby order that to deploy the Future Skills Experts from the Engineering Colleges to the mapped 6,790 Govt. High Schools in the State, at the rate of one Expert for (3) schools in j ob work mode.
13. The Chairman, AP Higher Education Council, the Commissioner of School Education, the Commissioner of School Infrastructure and the State Project Director, Samagra Shiksha will take necessary actions in this regard.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**PRAVEEN PRAKASH**

PRINCIPAL SECRETARY TO GOVT.

***

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

TRIBAL WELFARE DEPARTMENT - Up-gradation of (2S 1) posts - Language Pandits (Telugu-98), (Hindi-93) and Physical Education Teachers (60) in the Tribal Welfare Ashram High Schools to the cadre of School Assistants in the Tribal Welfare Ashram High Schools on par with the School Education Department and Municipal Administration & Urban Development Departments in the interest **of** quality education in Tribal areas- Permission Accorded.

**TRIBAL WELFARE (EDUCATION) DEPARTMENT**

**G.O.Ms.No.1** **Dated.03.01.2024**

**Read:**

E -file received from the Director of Tribal Welfare, A.P., Vijayawada in Computer No.116120, Dated: 18.03.2020.

*****

**ORDER :**

In the reference read above, the Director of Tribal Welfare Department, A.P., Vijayawada has informed that, the School Education Department have issued orders for up-gradation of the posts of Language Pandits and Physical
Education Teachers in Government Zilla Parishads, Manda} Parishads, Municipal High Schools and Government Upper Primary Schools to School Assistants vide G.O.Ms.No.77, School Education (SER.II) Department dated.30.12.2019. The Director of Tribal Welfare Department, A.P., Vijayawada
has sent a proposal for up-gradation of (2S 1) posts i.e., Language Pandits (Telugu-98), (Hindi-93) and Physical Education Teachers (60) in Tribal Welfare Ashram High Schools to School Assistants in Tribal Welfare Ashram High Schools with effect from 30.10.2019 on par with the School Education Department.

2. The Government after careful examination of the matter hereby accord permission to the Director of Tribal Welfare Department, A.P., Vijayawada for up-gradation of (2S1) posts i.e., Language Pandits (Telugu-98), (Hindi-93) and Physical Education Teachers (60) to the cadre of School Assistants in the Tribal Welfare Ashram High Schools which are not having School Assistant posts in the subjects of Telugu, Hindi & Physical Education Teachers on par with the School Education Department and Municipal Administration & Urban Development Departments in the interest of quality education in Tribal areas.
3. This order is issued with the concurrence of the Finance Department vide U.O.No:22007S7 / HR.II/ FINO-HROPDPP / CRRD / 143 /2023, Dated.06.12.2023.
4. The Director of Tribal Welfare Department, A.P., Vijayawada shall take necessary action in this matter by allowing promotions as per the existing rules.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**KANTILAL DANDE**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***


## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| " ఆప్షనల్ | రూ | 11,000.00 |

## 10వ తరగతి టెస్ట్ పేపర్లు సిద్ధం

2024 మార్చిలో జరగబోవు 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయడానికి నిపుణులైన ఉపాధ్యాయులతో తయారు చేయించిన టెస్ట్ పేపర్లు సిద్ధంగా ఉన్నవి. ప్రతి సబ్జెక్ట్‌కు 4 పేపర్లు చొప్పున ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో తయారు చేయబడినవి. కావలసిన వారు యుటియఫ్ జిల్లా శాఖల బాధ్యులను సంప్రదించగలరు.

వెల రూ.75/-లు మాత్రమే.

## 2024 యుటియఫ్ డైరీ

ఆకర్షణీయమైన, మన్నికైన బైండింగ్‌తో కూడి విలువైన సమాచారంతో సిద్ధమైంది. డైరీతోబాటు అధ్యాపకదర్శిని, వాల్ క్యాలెండర్ ఉచితం.

డైరీ సెట్ రూ.225/-లు మాత్రమే.

కావలసిన వారు యుటియఫ్ జిల్లా శాఖలు, బాధ్యులతో అడ్వాన్స్‌లు చెల్లించి పొందగలరు.

# ఆర్థిక సమస్యల సాధనకై పాత తాలూకా కేంద్రాల్లో ధర్నాలు



శ్రీకాకుళం



విజయనగరం



మన్యం



విశాఖ



కోనసీమ



పశ్చిమగోదావరి



ఏలూరు




కృష్ణా



ఎన్.టి.ఆర్.



ప్రకాశం



నెల్లూరు



తిరుపతి




చిత్తూరు




కర్నూలు




శ్రీసత్యసాయి

RNI : APMUL/2019/80460 VOL - 5 ISSUE - 01 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 08/01/2024 Date of Posting : 11,12/01/2024 Lic.No.D/VJ/159/2024-26

# షేక్ సాబ్జీకి నివాళులు














## మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నాలు




పార్వతీపురం




గుంటూరు




నంద్యాల




కడప

TO

______________________________

______________________________

______________________________